# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | మంగళవారం-15- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 49 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




## రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమే

- రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్భాగవతం' ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అన్న ముఖ్యమంత్రి
- 'రామాయణం' సీరియల్‌లా 'శ్రీమద్భాగవతం-పార్ట్1' విజయం సాధించాలని ఆకాంక్షించిన సీఎం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్భాగవతంపార్ట్ 1' చిత్రీకరణ ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సాగర్ పిక్చర్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని వ్యాఖ్యానించారు.


2లో..



# నీరు తేవడమంటే గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

**కాళేశ్వరం ప్రాజెక్టుపై తీవ్ర విమర్శలు.. బీఆర్ఎస్‌కు రేవంత్ సవాల్**

- తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డులు పంపిన చేసిన సిఎం రేవంత్ రెడ్డి
- రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు,
- ఆకలి తీర్చే ఆయుధం రేవంత్ రెడ్డి
- పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ కు సన్నబియ్యం ఆలోచన రాలేదని విమర్శలు
- 34.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..



నల్గొండ, (తెలంగాణ ముచ్చట్లు) :

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి..గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ.34.20 కోట్ల విలువైన పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

2లో..

## కూలీల జీవన స్థితిగతులపై ఆరా

- కూలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి..
- సమస్యలు చెప్పుకున్న రైతులు!

2లో..



## కవితపై మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసిన తీన్మార్ మల్లన్న

- నిన్న క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి
- కవిత అనుచరులు విధ్వంసం సృష్టించారని మండలి చైర్మన్‌కు ఫిర్యాదు
- తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరినట్లు తీన్మార్ మల్లన్న వెల్లడి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

నిన్న తనపై హత్యాయత్నం జరిగిందని, ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. కవిత అనుచరుల విధ్వంసాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి జరిగింది. ఈరోజు మండలి చైర్మన్?ను కలిసిన మల్లన్న దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు.

2లో..



## బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది

### రామచందర్‌రావు ఫైర్

నల్గొండ, (తెలంగాణ ముచ్చట్లు) :

అర్హత ఉన్న అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకే రేషన్ కార్డులు ఇస్తున్నారని.. మిగతా వారి పరిస్థితి ఏమిటనీ ప్రశ్నించారు. రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని స్పష్టం చేశారు. రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటో పెట్టాలని సూచించారు.

2లో..





## కేసీఆర్ చేసిన తప్పులను మాపై రుద్దుతున్నారు

- వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటాం
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది
- కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు
- మల్లు భట్టి విక్రమార్క ఫైర్

2లో..

## కేసీఆర్‌తో హరీష్‌రావు కేటీఆర్ కీలక భేటీ

నల్గొండ, (తెలంగాణ ముచ్చట్లు) :

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకంట్ల చంద్రశేఖర్‌రావుని నందినగర్ నివాసంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్‌రావు ఇవాళ(సోమవారం, జులై14)న భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీష్‌రావు చర్చించారు.

2లో..



## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

- ప్రస్తుత తాత్కాలిక సీజే సుజయ్ పాల్ బదిలీ .. కలకత్తా హైకోర్టుకు వెళ్లనున్నారు
- జస్టిస్ ఏకే సింగ్ జీవన ప్రస్థానం.. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి న్యాయ విద్య
- జార్ఖండ్ నుంచి త్రిపుర వరకూ సేవా యాత్ర.. తాజాగా తెలంగాణ హైకోర్టుకు బాధ్యత



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కొలీజియం సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. కాగా, ఇంతకు ముందు త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ పనిచేశారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది.

2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# నీరు తేవడమంటే గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వలేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతులు పండిరచిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు



వస్తున్నాయని గుర్తు చేశారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు.

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన 18 నెలల కాలంలోనే రూ. 6,500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

# రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమే

(మొదటి పేజీ తరువాయి)

ఫిల్మ్ సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ తెలంగాణకు గర్వకారణమని ఆయన అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీని ఎంతో అద్భుతంగా నిర్మించారని ప్రశంసించారు. తాను యూనివర్సల్ స్టూడియోను చూడలేదని, కానీ రామోజీ ఫిల్మ్ సిటీ మాత్రం దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అని కొనియాడారు. రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణలో ఉందని చెప్పడానికి గర్విస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నలభై ఏళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైందని, కరోనా సమయంలో మళ్లీ ఆ సీరియల్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృ



ష్టించిందని గుర్తు చేశారు. 2035 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని ముఖ్యమంత్రి అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందుకోసం విజన్ 2047 డాక్యుమెంట్ సిద్ధం చేసుకున్నామని, అందులో సినిమా రంగానికి ప్రత్యేక అధ్యాయం ఉందని వెల్లడిరచారు. రామానంద్ సాగర్ నాడు తీసిన 'రామాయణం' సీరియల్ ఎంతటి విజయం సాధించిందో, ఇప్పుడు శ్రీమద్భాగవతం కూడా అంతే విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# కూలీల జీవన స్థితిగతులపై ఆరా

ఖమ్మం, (తెలంగాణ ముచ్చట్లు):

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎప్పుడూ ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉండే ఆయన తన పర్యటనలో కాసేపు రైతులు, కూలీలతో ముచ్చటించారు. కాన్వాయ్ దిగి పంట పొలాల్లోకి వెళ్లారు. సాగు చేస్తున్న పెసర పంటను సందర్శించి, రైతులతో మాట్లాడారు. పంటల పెంపకం, సాగు పరిస్థితులు, సాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి నాటు కూలీలను కలసి, వారి జీవన స్థితిగతులపై ఆరాతీశారు. మహిళా కూలీలు ఎదు



ర్కొంటున్న సమస్యలతో పాటు రోజువారీ వేతనాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పంట స్థితిగతుల పరిశీలనతో పాటు పల్లె జీవన వ్యవస్థపై అవగాహన పెంచుకునే ప్రయత్నం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బంధు, వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడమే ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. ఇక స్వయంగా మంత్రి తమ దగ్గరకు వచ్చి మాట్లాడటంతో కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.

# కవితపై మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసిన తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనుచరులు క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చి చేసిన విధ్వంసాన్ని చైర్మన్‌కు వివరించానని తెలిపారు. డీజీపీని కూడా కలిసి ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడిరచారు. కార్యాలయంపై దాడి నేపథ్యంలో తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరానని తీన్మార్ మల్లన్న తెలిపారు. కవితపై ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేసి, చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. దాడి ఘటనపై విచారణ జరుపుతా



మని మండలి చైర్మన్ హామీ ఇచ్చారని వెల్లడిరచారు. కవిత బీసీ నినాదం వినిపించడంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. బీసీల కట్టుబాట్లు, పదజాలం ఏమిటో కవితకు తెలియదని వ్యాఖ్యానించారు. బీసీల రాజకీయాన్ని నిలువరించాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ నినాదం ఎత్తుకున్నారని ఆరోపించారు. మరోవైపు, క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి కేసు నేపథ్యంలో పోలీసు శాఖ తీన్మార్ మల్లన్నకు చెందిన ఇద్దరు గన్‌మన్లను సరెండర్ చేసింది. పోలీసు శాఖ ఇద్దరి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. తీన్మార్ మల్లన్న చెబితే తాము కాల్పులు జరిపామని పోలీసులు విచారణలో తెలిపారు. అంతకుముందు, తీన్మార్ మల్లన్న ఈ దాడిపై మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు కవితపై కేసు నమోదు చేశారు.

# కేసీఆర్ చేసిన తప్పులను మాపై రుద్దుతున్నారు

ఖమ్మం, (తెలంగాణ ముచ్చట్లు):

తమ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని నొక్కిచెప్పారు. ఇవాళ (సోమవారం,జులై 14)న కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగునీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్ట్‌లు అని అభివర్ణించారు. గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండి



పడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. రైతులు పండిరచిన పంటకు పెట్టుబడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం: మంత్రి పొంగులేటి**

రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టుకుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు.

# బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నల్గొండ జిల్లాలో రామచందర్‌రావు పర్యటించారు. ఆయనకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ నేతలకు రాబోయే ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనేనని నొక్కిచెప్పారు. తమ కార్యకర్తల కళ త్వరలో నెరవేరబోతుందని ఉద్ఘాటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామగ్రామాన కాషాయం జెండా ఎగరవేయాలని బీజేపీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. కాంగ్రెస్‌కి ఓట్లు వేసి ప్రజలు బాధపడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పార్టీలని.. నల్లగొండలో ఆ రెండు పార్టీల్లోని కుటుంబాలే పరిపాలిస్తున్నాయని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లను తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాడుతోందని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనను చూశారని.. బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని రామచందర్‌రావు కోరారు.

# తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలా ఉండగా, అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. అనంతరం 1990 నుంచి 2000 వరకూ ఉత్తర్ ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తర్వాత 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార?ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకూ జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన



న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి సాధించారు. కాగా, తాజాగా తెలంగాణ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

# కాంగ్రెస్ నేత హత్య

నాగర్ కర్నూల్ (తెలంగాణ ముచ్చట్లు):

నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ నేత ఒకరు దారుణ హత్యకు గురయ్యాడు. రెండు రోజులుగా కనిపించకుండా పోయిన సదరు నేత.. చివరకు ఓ రిజర్వాయర్ లో శవమై తేలాడు. జిల్లాలోని కల్వకోల్ గ్రామంలో సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. కల్వకోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కర్నాటి దామోదర్ గౌడ్ (48) కనిపించకుండా పోయారు. రెండు రోజులుగా ఇంటికి రాకపోవడంతో దామోదర్ గౌడ్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సింగోటం రిజర్వాయర్ లో మృతదేహం లభించింది. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దామోదర్ గౌడ్ కు అదే గ్రామానికి చెందిన



ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సదరు మహిళతో గడిపేందుకు వెళ్లాడు. దామోదర్ గౌడ్ ఆ మహిళతో సన్నిహితంగా ఉండగా.. సదరు మహిళ భర్త, కొడుకు గమనించారు. ఆగ్రహం పట్టలేక ఇద్దరిపైనా దాడి చేసి దామోదర్ గౌడ్ ను కొట్టి చంపారు. ఆ తర్వాత శవాన్ని సంచిలో మూటకట్టి తీసుకెళ్లి ఎంజీకేఎల్ కెనాల్ లో పడేశారు. రెండు రోజుల తర్వాత దామోదర్ గౌడ్ మృతదేహం సింగోటం రిజర్వాయర్ లో తేలింది. ప్రస్తుతం ఆ మహిళను, ఆమె భర్త, కుమారుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేసీఆర్‌తో హరీష్‌రావు కేటీఆర్ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాగా.. ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయంగా వైరం నడుస్తోంది. సంగారెడ్డిలో జరిగిన బీసీల ఆత్మీయ సమావేశంలో ఇటీవల మల్లన్న పాల్గొన్నారు. ఆ సభలో కవితపై మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారు. బీసీలతో కవితకి ఏం సబంధమని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్‌లపై రేవంత్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువస్తే కవిత సంబురాలు ఎందుకు చేసుకుంటుందని నిలదీశారు. ఈ క్రమంలో మల్లన్న చేసిన వ్యాఖ్యలను కవిత తీవ్రంగా ఖండిరచారు. ఈ నేపథ్యంలోనే నిన్న(ఆదివారం) మల్లన్నకి సంబంధించిన క్యూ న్యూస్ మీడియా కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేశారు. కవితపై మల్లన్న మాట్లాడిన మాటలను ఖండిస్తూ ఈ దాడి చేశామని, మల్లన్న వెంటనే కవితకి క్షమాపణలు చెప్పాలని జాగృతి కార్యకర్తలు డిమాండ్ చేశారు.



అయితే ఈ దాడిని అడ్డుకోవడానికి మల్లన్న గన్‌మెన్ గాల్లోకి ఐదు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో జాగృతి కార్యకర్తకి గాయాలయ్యాయి. ఆ తర్వాత కవిత, మల్లన్నలు పోటాపోటీగా ఆరోపణలు చేసుకున్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కవిత కలిశారు. ఎమ్మెల్సీగా మల్లన్నని సస్పెండ్ చేయాలని కోరారు. ఈ పరిణామాలతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. ఈ నేపథ్యంలో కేసీఆర్‌ను కేటీఆర్, హరీష్‌రావు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నాకు న్యాయం చేయండి రైతు ఆవేదన



- బాటను ఇస్తానని రైతు మొత్తుకున్న వినని రెవెన్యూ అధికారి
- దళితులను అడ్డుపెట్టుకొని కొనుగోలు చేసిన పట్టా భూమిలో బాట తీస్తున్న వైనం
- అధికారుల అండతో పంటపొలాన్ని పాడుచేసిన గ్రామస్తులు.
- నాటు వేసిన ఎకరం పొలము నారమడిని రోజర్ ట్రాక్టర్ తో తొక్కించిన గ్రామస్తులు

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

దగ్గరుండి నాటు వేసిన పంటను డోజర్ ట్రాక్టర్ తో దున్నించిన ఆర్ఐ నా పేరున ఉన్న భూమిని చూపించి బాటను తీసుకోమని మొరపెట్టిన వినని రెవెన్యూ అధికారి గ్రామంలో ఉన్న దళితులను ముందు పెట్టి నాటు వేసిన పంట పొలంలో ట్రాక్టర్ తో తొక్కించిన వ్యక్తులు

జనగామ జిల్లా స్టేషన్ ఘనాపూర్ మండల కేంద్రంలో ని విశ్వనాధపురం గ్రామములో బాధిత రైతు చిలగాని శ్రీనివాస్ కొనుగోలు చేసి 14 సంవత్సరాలుగా పట్టాగ లిగి ఉన్న నా భూమిలో నుండి బాట కావాలంటూ ఈగ భాస్కర్ తండ్రి శ్రీశైలం ఆలియాస్ భగీరథ చిలగాని వెంకటేష్ వ్యక్తులు నా పంట పొలంలో నుండి బాట కావాలి అంటూ స్థానిక దళితులను ఉసిగొలిపి పురుష లను తీసుకొచ్చి రెవెన్యూ అధికారి ఆర్ఐ సతీష్ రెవెన్యూ అధికారి దగ్గర ఉండి నాటు వేసిన పంట పొలంలో డోజర్ బండితో తొక్కిచ్చాడంటూ సన్న కారు రైతు ఆవేదన.

పూర్తి వివరాలకు వెళితే జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని విశ్వనాధపురం గ్రామంలో రైతు చెలగాని శ్రీనివాస్ తండ్రి మొగులయ్య అనే వ్యక్తి గత 14 సంవత్సరాల క్రితం

ఎలుగం మల్లేశం తండ్రి చంద్రయ్య వయస్సు 67 నం.లు వృత్తి వ్యవసాయం నివాసం ఇంటి నెం. 668, ఐనవోలు గ్రామము, వర్ధన్నపేట మండలం, వరంగల్ జిల్లా , రెండవ వ్యక్తి ఎలుగం రాజేశ్వరి భర్త మల్లేశం వయస్సు 44 నం.లు వృత్తి గృహిణి, నివాసం ఇంటి నెం. 6-114, ఓంటిమామిడిపల్లి గ్రామము, వర్ధన్నపేట మండలం, వరంగల్ జిల్లా ల వద్ద18 102012 రోజున చిలగాని శ్రీనివాస్ తండ్రి/ మొగిలయ్య వయస్సు( 36) నం.లు వృత్తి వ్యాపారం, నివాసం విశ్వనాథపురం గ్రామము, ఘనపురం (స్టే) మండలం, వరంగల్ జిల్లా ఖుష్కి సర్వే నెం.3 విస్తీర్ణం య.015 గుం.లు 2వ వారి పేర రెవిన్యూ రికార్డులలో పట్టా యుండబడిన పట్టాదారు విస్తీర్ణం య.030 గుం.లు ఇరువురి మొత్తం విస్తీర్ణం 0.105 గం.లు విశ్వనాథపురం గ్రామము, జనగామ జిల్లా పరిధిలో కొనుగోలు చేశానని ఇట్టి భూమి నుండి ఈగ భాస్కర్ అలియాస్ భగీరథ, చిలకాని వెంకటేష్ అనే ఈ ఇద్దరు వ్యక్తులు కావల్సుకొని నన్ను ఇబ్బందుల కు గురి చేస్తూ భయభ్రాంతులకు గురివిస్తూ ఉన్నారని నాకు కలిగిన ఎకరా ఐదు గంటల భూమిని చూపించి అందులో నుండి బాట తీసుకోమని నేను ఎంత మొత్తుకున్న నా మాట వినలేదని పంట వేయకుండా ఖాళీగా ఉన్నప్పుడు చప్పుడు చేయని వ్యక్తులు నాటు వేసుకున్న తర్వాత రెవెన్యూ అధికారిని తీసుకుని వచ్చి నా పొలమును నాశనం చేశారని మూడు వరిమలను డోజర్ ట్రాక్టర్ తో డోజర్ ట్రాక్టర్ వెడల్పు బాటను తీశారని పంటను పూర్తిగా పాడు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పంటను పాడు చేసిన సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాకు న్యాయం జరిగించాలని కోరారు.





## మాజీ మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

- పరిపాలన చేతకాక ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



వనపర్తి మండలం కాశింనగర్ ఎర్రగట్టు తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 40మంది కార్యకర్తలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.వారికి కండువాలు కప్పి పార్టీలోకి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లు వేశామని కానీ ఉన్న సంక్షేమ పథకాల కు కోతలు పెట్టడం,రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ నిర్లక్ష్యం చేయడంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వల్లే అభివృద్ధి సాధ్యం అని పార్టీలో చేరుతున్నాం అని అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. కాసింనగర్ చుట్టూ పక్కల తండాలు సాగునీటి కోసం పడుతున్న కష్టాలు చూసి కె.సి.ఆర్ ను ఒప్పించి 3.10.2023రోజు 50కోట్ల రూపాయలు రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ కోసం మంజూరు చేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వాయర్ నిర్మాణ పనులు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం చేసి రైతులను ఇబ్బంది పెడుతుందని ఆయన విమర్శించారు.వెంటనే ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులతో ప్రజలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాము అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతకాక సంక్షేమ పథకాలు రైతు భరోసా, రైతు భీమా,రైతు రుణ మాఫీ,ధాన్యంపై బోనస్ ఎగ్గొట్టారని అన్నారు.కె.సి.ఆర్ హయాములో 11విడతలుగా రైతు బంధు 72వేల815కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎకరానికి 15వేలు ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ యువతకు 2లక్షల ఉద్యోగాలు,ఆసరా పింఛన్లు 4వేలు,తులం బంగారం,మహిళలకు 2500 అని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా ఎస్.టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, మాధవ రెడ్డి, ధర్మా నాయక్, మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ పూర్ నరసింహా రవి ప్రకాష్ రెడ్డి, నరేష్ ఏర్వ. సాయి ప్రసాద్ ,ప్రేమ్ నాథ్ రెడ్డి,చిట్యాల. రాము,గోపాల్ నాయక్,రేవెల్లి రాము సక్రూ నాయక్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య పోషకాలు తీసుకోవాలి

- మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు




పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో ఉద్యాన కళాశాల,మోజర్ల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం (యూనిట్ 2) లో నాల్గవ రోజు ఉద్యాన కళాశాల విద్యార్థులు యన్.యస్.యస్ ఆఫీసర్ కె. భాస్కర్ అధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార లోపాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. అసమతుల్య పోషకాలు, పేదరికం, అస్వచ్ఛత ఆహారం, సరైన పోషకాలు తీసుకోకపోవడం, అవగాహన లేకపోవడం అనేవి పోషకాహార లోపాలకు ప్రధాన కారణాలని విద్యార్థులు యన్. అఖిల, తరుణ్, సాయితేజ వివరించారు. అంగన్వాడీ టీచర్లు అరుణ, శారదలు బాలామృతం యొక్క ప్రాముఖ్యత గురించి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వివరించారు. ప్రతి రోజు తప్పకుండా ఒక గుడ్డును ఆహారంగా తీసుకోవాలని ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ యుగంధర్ సూచించారు. అనంతరం ఇటీవలి కాలంలో మార్కులు తక్కువగా వస్తున్నాయని పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మ హత్యలు చేసుకొని బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. ఆత్మ హత్యలు నివారణ కోసమని కళాశాల యన్.యస్.యస్ విద్యార్థులు మోజర్ల గ్రామంలో వీధి వీధి తిరుగుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిరీష, ఆంజనేయులు, ఉద్యాన విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఎస్బిఐ ఖాతాలు ఓపెన్

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

కరుణాపురం గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులకు ఎస్బిఐ శివునిపల్లి బ్రాంచ్ స్టేషన్ ఘనపూర్ సి ఎఫ్ ఎల్ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన్ ధన్ ఖాతాలను పి ఎం జె డి వై ఖాతాలను తెరిపించడం జరిగింది ఇందుకు సంబంధించిన ఏటీఎం కార్డు అందజేసిన బ్యాంకు సిబ్బంది

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వృక్షాన ఇంచార్జ్ స్వప్న స్టేషన్ఘన్పూర్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ నేల రాకేష్ తోకల చందర్ నాగవల్లి భార్గవి వి ఐ డి ఎస్ ఏరియా కోఆర్డినేటర్ తాదూరి దయాకర్ క్లస్టర్ కోఆర్డినేటర్ నాగబండి సంతోష్ ఎస్బిఐ సూనిపల్లి బ్యాంకు మిత్ర సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


## ఫ్యాన్ కు ఉరి వేసుకొని డాక్టర్ ఆత్మహత్య

- ఇద్దరు భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టిన రీల్స్ అమ్మాయి.
- రీల్స్ చేసే అమ్మాయి తో ప్రేమాయణం సాగించిన వైద్యుడు సృజన్.

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



వరంగల్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో డెంటిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ ప్రత్యూష తన గదిలో గదిలో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లు హసన్ పర్తి పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతురాలు డాక్టర్ ప్రత్యూషకు 2017 సంవత్సరంలో డాక్టర్ సృజన్ కార్డియాలజిస్ట్ తో వివాహం జరిగిందని వారికి ఇద్దరూ కుమార్తెలు ఉన్నారని పెద్ద కుమార్తె జానూష సృజన్ (7)చిన్న పాప జెస్సికాస్ సృజన్(7 నెలలు) ఉన్నారని డాక్టర్ సృజన్ కు సోషల్ మీడియా ద్వారా పరిచయమైన శృతి తో చనువుగా ఉంటూ అక్రమ సంబంధం పెట్టుకొని తన భార్య ప్రత్యూషను శారీరకంగా మానసికంగా వేధించి హింసించడంతో అత్తమామలైన మధుసూదన్ పుణ్యవతిలకు చెప్పగా వారు కొడుకును మందలించకపోగా సమర్ధించి బాధించినట్లు తెలిపారు. మృతురాలి భర్త సృజన్ తో అక్రమ సంబంధం ఉన్న శృతి కూడా ప్రత్యూష కు ఫోన్ చేసి బెదిరించడంతో ప్రత్యూష తన గదిలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలియజేశారు. తన కుమార్తె మరణానికి కారణమైన డాక్టర్ అల్లాడి సృజన్ కార్డియాలజిస్ట్, అల్లాడి మధుసూదన్, అల్లాడి పుణ్యవతి, బానోతు శృతి లపై మృతురాలు డాక్టర్ ప్రత్యూష తల్లి తంజావూరు పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి సిఐ చేరాలు తెలిపారు.



## ఎంపీ మల్లురవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదిన సందర్భంగా సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఎంపీ నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఉన్నత విద్యావంతుడు, పిలిస్తే పలికే నాయకుడు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గా వ్యవహరిస్తూ నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసే డా: మల్లురవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, డిఎస్ మహేష్,వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అవార్డు పొందిన వక్కల వెంకటస్వామికి సన్మానం

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

నాగేంద్రనగర్ జులైవాడకు చెందిన వక్కల వెంకటస్వామి ఇటీవల డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా హనుమకొండ జిల్లా జులైవాడలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ పాష ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా సయ్యద్ అప్సర్ మాట్లాడుతూ, "ఇలాంటి అవార్డులు యువతకు ప్రేరణగా నిలుస్తాయి. వెంకటస్వామి ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ బషీర్, పొట్ల నితిన్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ సలీం, మేదర్ శ్రీకాంత్, రాము, శరత్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# చెంగల రవీందర్‌ను పరామర్శించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

**నెక్కొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ఇటీవల మృతిచెందిన చెంగల మొగిలియ్య గౌడ్ కుటుంబాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సోమవారం పరామర్శించారు. నెక్కొండ మండలం సూరి పల్లి గ్రామానికి చెందిన మొగిలియ్య గౌడ్ కుమారుడు చెంగల రవీందర్, ఎంపీ వ్యక్తిగత సహాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య, ఆమె భర్త డాక్టర్ నజీర్ తో కలిసి చెంగల కుటుంబ నివాసానికి వెళ్లి, మొగిలియ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీతో కలిసి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.







# ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాద పరిషత్ నూతన కమిటీ ఏర్పాటైంది

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాద పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నాడు ఘనంగా జరిగింది. సమావేశం అనంతరం కొత్త కమిటీ ఎన్నికలు నిర్వహించగా, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, పాట్రన్ మెంబర్లు, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. న్యాయవాదుల ఉత్సాహభరితంగా పాల్గొనగా,సమావేశం జోష్‌గా సాగింది.
పరిషత్ నూతన అధ్యక్షుడిగా చోల్లేటి రామ కృష్ణను ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా డాక్టర్ వల్లపు మురళీధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా, కోశాధికారిగా ఎం. సంపత్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా సిహెచ్. చిదంబరనాథ్, పి. సుదర్శన్, పి. ప్రవీణ్ కుమార్, పి. వెంకటేశ్వర్లు వ్యవహరించనున్నారు.
ఇదే సందర్భంగా పాట్రన్ మెంబర్లుగా ఎల్. జలంధర్ రెడ్డి, వై. శ్యాంసుందర్ రెడ్డి, సిహెచ్. ప్రభాకర్ రావు, కె. రాజేశ్వరరావు, కెవికె గుప్తా, పి. సంజీవరెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యదర్శులుగా టి. గౌతమ్ ప్రసాద్, కె. పూర్ణ చందర్, ముసిపట్ల శ్రీధర్ గౌడ్, పి. కమలాకర్, పి. కీర్తి తేజ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా బోనాల అనిల్ కుమార్, బి. రమేష్, సిహెచ్. నాగమణి, ఎస్. సింధు, వి. సుధా రెడ్డి, టి. లక్ష్మణ్, టి. లింగమూర్తి, బి. ఆదిరెడ్డి, టి. చంద్రశేఖర్, ఎ. నాగరాజు, కె. జగదీష్, టి. శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. సభ ముగింపు సందర్భంగా నూతన కమిటీకి సభ్యులంతా అభినందనలు తెలియజేశారు. న్యాయవాదుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కమిటీ చురుకుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

# ఇంటర్ విద్యార్థి మణితేజ ఆకస్మిక మృతి

- **ఘటనపై విచారణ ప్రారంభించిన పోలీసులు**

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

కరుణాపురంలోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో చదువుతున్న ఇంటర్ విద్యార్థి బత్తిని మణితేజ ఆకస్మిక మృతి వ్యవహారం కలకలం రేపింది. ఈ ఘటనపై విద్యార్థి తండ్రి బత్తిని కుమారస్వామి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మణితేజ (18), కరుణాపురంలోని బీసీ వెల్ఫేర్ తెలంగాణ జ్యోతీ జ్యోతిరావు పూలే





రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం (ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం) చదువుతున్నాడు. పూర్తి ఆరోగ్యంగా ఉండే మణితేజ, సోమవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో హాస్టల్ ప్రాంగణంలో వాకింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా కిందపడిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న పీఈటీ ఉపాధ్యాయులు స్పందించి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.
వెంటనే మణితేజను వరంగల్ ఎంజిఎం ప్రభుత్వాసుపత్రికి తరలించినా, అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధృవీకరించారు. కొద్దిసేపటికే మణితేజ తండ్రి కుమారస్వామి మరియు తల్లి విశాల ఆసుపత్రికి చేరుకుని ఈ విషయాన్ని తెలుసుకుని కన్నీరుమున్నీరయ్యారు.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలంటూ కుమారస్వామి ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్సై నరసింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. మణితేజ మృతి హాస్టల్ విద్యార్థులు, కుటుంబసభ్యులు, గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

# డాక్టరేట్ పొందిన వక్కల వెంకటస్వామికి కోర్టు ఔట్సోర్సింగ్ కార్మికుల సన్మానం

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా నారాయణగిరి గ్రామానికి చెందిన వాస్తవ్యులు, నాగేంద్రనగర్‌లో నివసిస్తున్న వక్కల వెంకటస్వామిని డాక్టరేట్ అవార్డు పొందిన సందర్భంగా వరంగల్ హనుమకొండ కోర్టు ఔట్సోర్సింగ్ హౌస్‌కీపింగ్ కార్మికులు ఘనంగా సన్మానించారు. కార్మికులకు ఎల్లవేళలా అండగా నిలిచే వ్యక్తిగా, వారి సమస్యలపై ఎప్పుడూ పాటుపడే జర్నలిస్టుగా వెంకటస్వామి సేవలపై కార్మికులు అభినందన వ్యక్తం చేశారు. ‘‘మా



కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ ధైర్యాన్ని నూరిన వ్యక్తికి డాక్టర్ అవార్డు రావడం మాకు గర్వకారణం’’ అని కార్మికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సురేందర్ జి, రజిత ఈ, సుకన్య బి, వసంత తదితర కార్మికులు పాల్గొన్నారు.

# త్వరలో ఆపిల్ ఐఫోన్ 17ఈ విడుదల


17ఈలో జ2 మోడెమ్‌ని చేర్చే అవకాశం కూడా ఉంది. అయితే ఈ టెక్నాలజీ ఐఫోన్ 18తో ప్రారంభమయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి ఐఫోన్ 17ఈ విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ దీనిపై ఎన్నో రకాల పుకార్లు వ్యాపిస్తున్నాయి. ఆపిల్ త్వరలో తన కొత్త బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ ఐఫోన్ 17 ఈ ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఇది వచ్చే ఏడాది 2026 వసంత కాలంలో మార్కెట్లోకి విడుదల కానున్నట్లు తెలుస్తోంది. నివేదికల ప్రకారం.. ఈ మోడల్ ఆపిల్ గత సంవత్సరం విడుదలైన మోడల్ కంటే మెరుగైనదిగా ఉండే అవకాశం ఉంటుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. ఐఫోన్ 16ఈ తర్వాత ఐఫోన్ 17 ఈ ప్రవేశం గురించి వినియోగదారులు, టెక్ పరిశ్రమలో మరింత చర్చ మొదలైంది. ఐఫోన్ 17 ఈ ఆపిల్ తాజా ఈ 19 చిప్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ఇది ఐఫోన్ 16 ఈ లో కనిపించే ప్రస్తుత ఈ 18 చిప్ నుండి అప్‌గ్రేడ్ పొందినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భవిష్యత్తులో ఆపిల్ ఇంటెలిజెన్స్ అప్‌డేట్‌ల కోసం




దీనిని రూపొందిస్తున్నట్లు సమాచారం. దీని డిజైన్ పెద్దగా మారదు. ఫేస్ ఐడితో సింగిల్ 48మీ కెమెరాతో వస్తున్నట్లు పుకార్లు ఉన్నప్పటికీ, A19 ప్రాసెసర్‌ను చేర్చడం గణనీయమైన మెరుగుదలను సూచిస్తుంది. 17ఈ లో జ2 మోడెమ్‌ని చేర్చే అవకాశం కూడా ఉంది. అయితే ఈ టెక్నాలజీ ఐఫోన్ 18తో ప్రారంభమయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి ఐఫోన్ 17ఈ విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ దీనిపై ఎన్నో రకాల పుకార్లు వ్యాపిస్తున్నాయి. లాంచ్ దగ్గర పడుతున్న కొద్దీ లీక్‌లు, పుకార్లు ఎక్కువైపోతున్నాయి. అయితే ఈ మోడల్ డిస్‌ప్లే ఐఫోన్ 14 డిస్‌ప్లేలాగా ఉండే అవకాశం ఉందని లీకుల ద్వారా తెలుస్తోంది.

# ఎయిర్‌టెల్ మీకో భారీ ఆఫర్.. అదేంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు..!

మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రెండు లక్షల.
భారతి ఎయిర్‌టెల్ భారతదేశంలోని అతి పెద్ద టెలికాం కంపెనీలలో ఒకటి. ప్రీపెయిడ్‌పోస్ట్‌పెయిడ్ సేవలతో పాటు, కంపెనీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను కూడా అందిస్తుంది. మీరు మొబైల్ రీఛార్జ్, బ్రాడ్‌బ్యాండ్ బిల్లు లేదా రీఛార్జ్‌పై చాలా ఆదా చేయాలనుకుంటే అద్భుతమైన ఆఫర్ అందిస్తోంది. ప్రతి రీఛార్జ్‌పై 25 శాతం వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చాలా మంది వినియోగదారులకు తెలియదు. ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్‌తో భాగస్వామ్యంతో ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టింది. ఈ కార్డు ప్రత్యేకత ఏమిటంటే, రీఛార్జ్‌ల వంటి యుటిలిటీ చెల్లింపులపై మీరు బంపర్ క్యాష్‌బ్యాక్ పొందుతారు. మీరు ఎయిర్‌టెల్




రీఛార్జ్‌లపై ఆదా చేయాలనుకుంటే ఈ కార్డ్ మీకు సరైన ఎంపిక అవుతుంది. దీనితో ఇతర కంపెనీల రీఛార్జ్‌లపై కూడా డిస్కౌంట్లు అందిస్తోంది.
25 శాతం క్యాష్‌బ్యాక్ : ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ సహాయంతో సబ్‌స్క్రైబర్లు రీఛార్జ్ చేసుకోవాలి. అలాగే ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌తో చెల్లిస్తే ఎయిర్‌టెల్ సేవలకు రీఛార్జ్ చేయడం ద్వారా ఫ్లాట్ 25 శాతం క్యాష్‌బ్యాక్ అందుబాటులో ఉంటుంది. అదే సమయంలో ఇతర రీఛార్జ్‌లపై 10 శాతం క్యాష్‌బ్యాక్ ప్రయోజనం కూడా అందిస్తోంది. ఈ క్యాష్‌బ్యాక్ 60 రోజుల్లో ప్రాసెస్ చేయబడుతుంది. అలాగే నేరుగా క్రెడిట్ స్టేట్‌మెంట్‌లో భాగం అవుతుంది.
క్రెడిట్ కార్డ్ ప్రత్యేకత : స్విగ్గీజొమాటో వంటి ప్లాట్‌ఫామ్‌లలో చెల్లింపు చేస్తే కస్టమర్‌లు 10 శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు. దీని సహాయంతో పెట్రోల్, డీజిల్‌పై కూడా 1 శాతం సర్‌ఛార్జ్ కూడా మాఫీ అవుతుంది. ఈ విధంగా రీఛార్జ్‌పై పొదుపు చేయడమే కాకుండా మీరు ఫుడ్ డెలివరీ, కిరాణా షాపింగ్‌లో కూడా డబ్బు ఆదా చేయవచ్చు. మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే మీరు ఈ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది కాకుండా మీరు సులభంగా రూ.500 కంటే ఎక్కువ ఆదా చేయవచ్చు.

# దేశంలో స్కూల్ ఫీజుల దోపిడీ..?

- **క్రిప్టోకరెన్సీ సహ వ్యవస్థాపకుడు ఆశిష్ సింఘాల్ పోస్ట్ వైరల్**

ప్రస్తుతం భారతదేశంలో విద్యా ఖర్చులు పైపైకి వెళ్తున్నాయని క్రిప్టోకరెన్సీ సహ వ్యవస్థాపకుడు ఆశిష్ సింఘాల్ అన్నారు. ప్రైవేటు స్కూల్స్ పెంచుతున్న ఫీజుల స్థాయి చూస్తుంటే, ఇది ఒక దోపిడీ మాదిరిగా అనిపిస్తోందన్నారు. ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దేశంలో ప్రైవేటు స్కూళ్ల ఫీజులు రోజురోజుకు ఆకాశాన్ని తాకుతున్నాయని క్రిప్టోకరెన్సీ సహ వ్యవస్థాపకుడు ఆశిష్ సింఘాల్ తెలిపారు. బెంగళూరు వంటి నగరాల్లో స్కూళ్లలో మూడో తరగతి విద్యార్థులకే ఏడాదికి రూ. 2.1 లక్షల ఫీజు వసూలు చేస్తున్నారని చెప్పారు. ఇక ఇంటర్నేషనల్ స్కూళ్లలో వీటి ఫీజులు ఇంకా ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. తన కుమార్తె కోసం పలు రకాల స్కూల్స్ వెళ్లి తెలుసుకున్నప్పుడు ఈ భారీ ఫీజుల గురించి తెలిసిందన్నారు. ఈ ఫీజులు ఇంజనీరింగ్, డిగ్రీ వంటి ఉన్నత చదువుల కంటే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. ఈ స్కూల్ ఫీజుల పెంపు, దోపిడీ కాకపోతే ఏంటని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. మధ్యతరగతి ఉద్యోగుల్లో జీతం పెరుగుదల గత 10 సంవత్సరాల్లో 0.4% ఉంటే, స్కూల్ ఫీజుల పెరుగుదల మాత్రం 10 నుంచి 30 శాతం వరకు ఉందన్నారు. దీంతో మొత్తం ఇంటి ఆదాయంలో విద్యా ఖర్చులు 19% అవుతున్నాయని చెప్పారు. మరోవైపు అహ్మదాబాద్‌లో కూడా 4వ తరగతి విద్యార్థులకు సంవత్సర ఫీజు రూ.1.8 లక్షలుగా ఉందన్నారు. ఇలాంటి ఫీజులు ఉన్న క్రమంలో తల్లిదండ్రుల నుంచి నర్సరీకి ఫీజులు రూపంలోనూ తీసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ విధానం తల్లిదండ్రుల ఇతర ఖర్చులను తగ్గించుకోవడానికి లేదా తమ పొదుపులను ఖర్చు చేయడానికి ఒత్తిడి చేస్తోందన్నారు. అద్దె, రవాణా, పుస్తకాలు, యూనిఫామ్‌ల వంటి ఖర్చులు కూడా ఈ భారాన్ని మరింత పెంచుతున్నాయన్నారు. ఈ ఫీజు విధానాలు కేవలం ఆర్థిక నెలకు రూ.3వేల వరకు ప్యాకేజీ ధర నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

# టీసీఎసలో జీతాల పెంపు ఇప్పట్లో ఉండకపోవచ్చు..!

- **లాభదాయకతే ముఖ్యమన్న సీఎఫ్ఓ సమీర్ సెక్సారియా**

జీతాల పెంపుపై ఐటీ దిగ్గజం టీసీఎస్ నోరు మెదపడం లేదు. జీతాల పెంపు ముఖ్యమైన విషయమే అయినా, లాభాలతో కూడిన అభివృద్ధి అంతకంటే ముఖ్యమని కంపెనీ సీఎఫ్ఓ సమీర్ సెక్సారియా తేల్చి చెప్పారు. దీంతో టీసీఎసలో జీతాల పెంపు ఎప్పుడు జరుగుతుందనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. సాధారణంగా టీసీఎసతో సహా ప్రధాన ఐటీ కంపెనీలు ఏటా ఏప్రిల్ నుంచి జీతాల పెంపు అమలు చేస్తాయి. అయితే ఈ సంవత్సరం ఏ ప్రధాన ఐటీ కంపెనీ కూడా జీతాల పెంపు గురించి ప్రకటించలేదు.
ఎందుకంటే..? : అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇతర కారణాలతో జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో టీసీఎస్ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే కేవలం ఆరు శాతం పెరిగింది. మార్చి త్రైమాసికం సైతం కంపెనీకి పెద్దగా కలిసి రాలేదు. దీంతో ఏప్రిల్ నుంచి అమలు చేయాల్సిన వార్షిక జీతాల పెంపు పక్కన పడిరది. ‘టీసీఎసలో జీతాలు పెంపు అరుదుగా మాత్రమే వాయిదా పడుతుంది, తిరిగి జీతాల పెంపునకు వెళ్లడమే నా ప్రాధాన్యత’ అని సీఎఫఓ చెప్పడం విశేషం. దీంతో టీసీఎసలో జీతాల పెంపు ఇప్పట్లో ఉండకపోవచ్చని భావిస్తున్నారు.
లాభాలకూ గండి: ప్రస్తుతం దేశీయ ఐటీ కంపెనీలు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలకు తోడు, ట్రంప్ సుంకాల పోటు పరిశ్రమను భయపెడుతోంది. ప్రధాన మార్కెట్లయిన అమెరికా, ఐరోపా నుంచి కొత్త ప్రాజెక్టులు పెద్దగా రావడం లేదు. వచ్చినా అరకొర ప్రాజెక్టులే. దీనికి తోడు చాలినంత ఏఐ నైపుణ్యాలున్న




నిపుణులు దొరక్క, అనేక కంపెనీలు ఉన్న ప్రాజెక్టులనే సక్రమంగా పూర్తి చేయలేకపోతున్నాయి. టీసీఎసని కూడా ఇవే సమస్యలు వేధిస్తున్నాయి. దీంతో జూన్ త్రైమాసికంలో 24.5 శాతానికి పడిపోయిన స్థూల లాభాన్ని మళ్లీ 26 నుంచి 28 శాతానికి పెంచడమే తమ ముందున్న ప్రాధాన్యత అని సెక్సారియా స్పష్టం చేశారు.
డిమాండ్‌ను బట్టే నియామకాలు : డిమాండ్ పెరిగితే తప్ప నియామకాలు పెంచే యోచన లేదని కూడా టీసీఎస్ సీఎఫఓ స్పష్టం చేశా రు. లేకపోతే కంపెనీ లాభాలు మరింతగా తగ్గే ప్రమా దం ఉందన్నారు. కొత్త ప్రాజెక్టులు పెద్దగా లేకపోవడంతో ఉన్న ఉద్యోగులనే సరిగా ఉపయోగించుకోలేక పోతున్నట్టు చెప్పారు. ఉద్యోగుల వినియోగం తమ చేతుల్లో ఉన్నా, డిమాండ్ మాత్రం తమ చేతుల్లో లేదన్నారు. ఉన్న ఉద్యోగులను సక్రమంగా వినియోగించుకోవడం, డిమాండ్ పుంజుకోవడం రెండూ తమకు ముఖ్యమేనని సెక్సారియా స్పష్టం చేశారు.

# హరిత ఇంధనంపై ఎన్ఎల్‌సీ ఇండియా

**రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడులు**

ప్రభుత్వ రంగంలోని ఎన్ఎల్‌సీ ఇండియా పెద్ద ఎత్తున వ్యాపార కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇందుకోసం 2030 నాటికి రూ.1.25 లక్షల కోట్లు ఖర్చు చేయనుంది. కంపెనీ ఎండీ, సీఈఓ మోటుపల్లి ప్రసన్న కుమార్ పీటీఐ వీడియోసకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడిరచారు. దీంతో తమ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుత 6,700 మెగావాట్ల నుంచి 2030 నాటికి 20,000 మెగావాట్లకు చేరుతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో కంపెనీ ఖర్చు చేసే రూ.1.25 లక్షల కోట్లలో రూ.65,000 కోట్లు పునరుత్పాదక, హరిత ఇంధన ప్రాజెక్టులపై ఖర్చు చేస్తామన్నారు. మిగతా రూ.60,000 కోట్లలో రూ.45,000 కోట్లు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం, మిగతా రూ.15,000 కోట్లు గనుల అభివృద్ధి కోసం ఖర్చు చేయబోతున్నట్టు ఆయన చెప్పారు. పునరుత్పాదక, హరిత ఇంధన ప్రాజెక్టులపై చేసే రూ.65,000 కోట్ల ఖర్చులో రూ.15,000 కోట్లు బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయబోతున్నట్టు వెల్లడిరచారు.
ఇతర ముఖ్యాంశాలు : తెలంగాణకు 200 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సరఫరా ఒప్పందంపై సంతకాలు. అంతర్గత వనరులు, దేశ, విదేశీ రుణాలు, ఐపీఓ ద్వారా విస్తరణ ప్రాజెక్టులకు నిధుల సమీకరణ. ఈ ఆర్థిక సంవత్సరంలోనే అనుబధ సంస్థ ఎన్ఎల్‌సీ ఇండియా రెన్యూవబుల్స్ లిమిటెడ్ (ఎన్ఐఆర్ఎల్) ఐపీఓ. ఎన్ఐఆర్ఎల్ ప్రాజెక్టుల్లో రూ.3,720 కోట్ల పెట్టుబడులకు సూత్రప్రాయ ఆమోదం. మాలిలో లిథియం ఖనిజ ప్రాజెక్టు కోసం రష్యా కంపెనీలో ఈక్విటీ వాటా. కాంగోలో కాపర్, కోబాల్ట్ ఖనిజ గనుల కోసం చర్చలు.

# మూత్రం రంగు మారి ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?



మీ చేతులు కాళ్ళలో అకస్మాత్తుగా వాపు కనిపించినా.. లేదా మూత్రం రంగు సాధారణం కంటే ముదురు రంగులో ఉంటే అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. ఈ సంకేతాలను అర్థం చేసుకోవడం.. సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. మీ చేతులు కాళ్ళలో అకస్మాత్తుగా వాపు రావడం ప్రారంభిస్తే లేదా మూత్రం రంగు సాధారణం కంటే ముదురు రంగులో కనిపిస్తే, దానిని తేలికగా తీసుకోవడం ప్రమాదకరం. ఈ లక్షణాలు తీవ్రమైన మూత్రపిండాల సమస్యను సూచిస్తాయి. వాస్తవానికి, మూత్రపిండాలు (కిడ్నీలు) సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో నీరు, విషపూరిత పదార్థాలు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని ప్రభావం మొదట చేతులు, కాళ్ళ వాపు, మూత్రం రంగుపై కనిపిస్తుంది. సాధారణ పరిస్థితులలో, మూత్రపిండాలు శరీరం నుండి విషపూరిత మూలకాలను, అదనపు నీటిని తొలగిస్తాయి. కానీ అది సరిగ్గా పనిచేయలేనప్పుడు, ఈ లక్షణాలు క్రమంగా బయటపడతాయి.. ఎక్కువ కాలం వీటిని విస్మరిస్తే ప్రమాదకరంగా మారుతుంది. మూత్రపిండాలు మన శరీరాన్ని వడపోత వ్యవస్థగా చేస్తాయి. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మూత్రం ద్వారా విష పదార్థాలను తొలగిస్తుంది. ఈ అవయవం సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో విష పదార్థాలు, నీరు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. ఇది వాపు, అధిక రక్తపోటు, బలహీనత వంటి సమస్యలకు దారితీస్తుంది. మూత్రపిండాల వ్యాధి మూత్రాన్ని మాత్రమే కాకుండా మొత్తం శరీరం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది ఎముక బలాన్ని తగ్గిస్తుంది.. రక్తహీనతకు కారణమవుతుంది.. గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. వ్యాధి తీవ్రమైతే, వ్యక్తి డయాలసిస్ చేయించుకోవలసి ఉంటుంది లేదా మూత్రపిండ మార్పిడి కూడా అవసరం కావచ్చు. అందువల్ల, వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స పొందడం చాలా ముఖ్యం. సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు వర్మ వివరిస్తూ.. మూత్రపిండాల వ్యాధి నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని.. దాని లక్షణాలు ప్రారంభంలో చాలా సాధారణం అనిపించవచ్చని పేర్కొన్నారు.. తరచుగా ప్రజలు వాటిని అలసట, నిర్జలీకరణం లేదా బలహీనతగా భావించి విస్మరిస్తారు. కానీ మీరు ఈ లక్షణాలను తీవ్రంగా తీసుకుంటే, సకాలంలో చికిత్స సాధ్యమవుతుంది. చేతులు, కాళ్ళు, ముఖంలో వాపు అత్యంత సాధారణ లక్షణం. దీనితో పాటు, మూత్రం రంగు నల్లబడటం, నురుగుతో కూడిన మూత్రం లేదా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సిన అవసరం ఉన్నట్లు అనిపించడం కూడా సంకేతాలు.. అని తెలిపారు.



# జీలకర్ర నీరు తాగితే బరువు తగ్గుతుందా..?

ఉరుకులు పరుగుల జీవితం.. పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం.. ఇవన్నీ మనం అనారోగ్యం బారిన పడేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా బరువు పెరగడం వల్ల.. కొలెస్ట్రాల్ పెరగడంతో బీపీ, గుండె జబ్బులు లాంటి ప్రమాదకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఉరుకులు పరుగుల జీవితం.. పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం.. ఇవన్నీ మనం అనారోగ్యం బారిన పడేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా బరువు పెరగడం వల్ల.. కొలెస్ట్రాల్ పెరగడంతో బీపీ, గుండె జబ్బులు లాంటి ప్రమాదకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల మధ్య.. చాలా మంది బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో.. బరువు తగ్గడానికి కొత్త డీటాక్స్ వాటర్ లేదా హోం రెమెడీ లాంటివి రీల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.. వీటిని మీ శరీర అవసరాలు తెలియకుండా మీ ఆహారంలో ఏదైనా చేర్చుకోవడం ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. బరువు తగ్గడంపై ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ఏదో ఒక ఇంటి నివారణ వైరల్ అవుతోంది. ముఖ్యంగా బరువు తగ్గడంపై తయారు చేసిన రీల్స్ లక్షలాది సార్లు వీక్షించబడుతున్నాయి.. అలాగే చాలా మంది షేర్ చేస్తున్నారు.. అలాంటి ఇంటి నివారణల్లో ఒకటి ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల ఊబకాయం వేగంగా తగ్గుతుందని, జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుందని.. బొడ్డు కొవ్వు తగ్గుతుందని చెప్పబడుతోంది. కానీ ఈ వాదనలో ఏదైనా నిజం ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది? దీనిపై వైద్య శాస్త్రం ఏమి చెబుతుంది? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రీల్స్‌లో, ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల బరువు త్వరగా తగ్గుతుందని చెబుతున్నారు. లక్షలాది మంది ఆలోచించకుండానే ఇలాంటి ఇంటి నివారణలను తీసుకోవడం ప్రారంభిస్తారు.. కానీ ఇవి నిజంగా ప్రభావవంతంగా ఉన్నాయా లేదా ప్రదర్శనలో భాగమేనా అనే ప్రశ్న తలెత్తుతుంది.




# అరటిపండు తింటే బరువు పెరుగుతారా..?

అరటి పండు అంటే అందరు ఇష్టంగా తింటారు. సీజన్‌తో సంబంధం లేకుండా అన్నీ రోజుల్లో ఇది లభిస్తుంది. ఈ పండులో ఎన్నో పోషకాలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అయితే అరటి తింటే బరువు పెరుగుతారా..? తగ్గుతారా..? అనేది చాలా మందికి తెలియదు. అరటి పండు.. సీజన్ తో పనిలేకుండా లభించే పండు. చాలా సులభంగా తక్కువ ధరకే దొరుకుతుంది ఈ పండు. చాలా ఇండ్లలో అరటి తప్పకుండా ఉంటుంది. అన్ని వయసుల వారు దీనిని ఇష్టంగా తింటారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఫైబర్, పొటాషియం, విటమిన్ బీ6 వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. అరటిని తింటే తక్షణ శక్తి లభిస్తుంది. అయితే అరటి తింటే బరువు పెరుగుతారా..? లేక తగ్గుతారా అనేది చాలా మందికి డౌట్. దీనికి సంబంధించి ఆరోగ్య నిపుణులు కీలక విషయాలు చెబుతున్నారు. మీడియం సైజు అరటిపండులో సుమారుగా.. 105 కేలరీలు, 27 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 3 గ్రాముల ఫైబర్, 1.3 గ్రాముల ప్రోటీన్, 0.3 గ్రాముల కొవ్వు ఉంటాయి. అంటే అరటిపండు తక్కువ కొవ్వు, అధిక ఫైబర్, అధిక శక్తి కలిగిన పండు అని అర్థం. అరటిపండును అధికంగా, టైమ్ కాని టైమ్‌లో తింటే బరువు పెరుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజుకు 23 అరటిపండ్లు తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. అరటిపండులో కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెర పుష్కలంగా ఉంటాయి. కాబట్టి మీరు దానిని తిన్న తర్వాత తగినంత శారీరక శ్రమ చేయకపోతే అది శరీరంలో కొవ్వుగా మారుతుంది. అప్పుడు ఆటోమేటిక్‌గా బరువు పెరుగుతారు. అరటి పండును సమతుల్య పరిమాణంలో, సరైన సమయంలో తినడం వల్ల బరువు తగ్గే అవకాశాలు ఉన్నాయి. దీనిలో ఉండే ఫైబర్ ఎక్కువసేపు కడుపును నిండుగా ఉంచుతుంది. దీంతో వెంటనే ఆకలివేయదు. కాబట్టి తక్కువ తినడం వల్ల బరువు తగ్గే ఛాన్స్ ఉంటుంది. వ్యాయామానికి ముందు అరటిపండు తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఇది కొవ్వును కరిగించడంలోనూ సహాయపడుతుంది. కానీ దీని కోసం ప్రతిరోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. రోజుకు ఒకటి కంటే ఎక్కువ అరటిపండ్లు తినకూడదు. రోజుకు ఒక అరటిపండు తినడం పూర్తిగా సురక్షితం, ఆరోగ్యకరమైనదని డైటీషియన్లు చెబుతున్నారు. ఉదయం అల్పాహారం లేదా వ్యాయామానికి ముందు అరటిపండు తినడం మంచిదని చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునేవారు స్మూతీలో అరటిపండును చక్కెర లేదా పాలతో కలపొద్దు. బరువు పెరగాలనుకుంటే.. అరటిపండును పాలు, గింజలు, వేరుశెనగ, వెన్న లేదా పెరుగుతో తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయి.

## ఈ ఫుడ్స్‌ను ఇలా తింటున్నారా.? ప్రమాదంతో సహజీవనం చేస్తున్నట్టే..


ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవడం చాల అవసరం. శరీరం పనితీరు బగుండాలంటే విటమిన్లు, ప్రోటీన్లు , కాల్షియం, మినరల్స్ పుష్కలంగా ఉన్న ఆహారాలు తీసుకోవాలి. ఈ పోషకాలు ఎన్నో ఆహారాలు, పానీయాలు తీసుకోవడం ద్వారా లభిస్తాయి. వీటి కోసం వైద్యులు, ఆరోగ్య నిపుణులు ఎప్పటికప్పుడు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలో ప్రజలకు సిఫార్సు చేస్తున్న. అయితే మనం ప్రతిరోజూ తినే కొన్ని ఆహారాలు ఆరోగ్యానికి హాని చేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యంగా కనిపిస్తున్నా కొన్ని పదార్థాలు నెమ్మదిగా మన శరీరానికి హాని కలిగిస్తుంటాయి. పాలకూర: ఇటీవల జరిగిన సర్వేలో ఫుడ్ పాయిజనింగ్‌కు కారణమయ్యే ఆహారాలు ఎన్ని ఉన్నాయి. ఏవున్నాయో అని తెలుసుకున్నారు. ఇందులో పాలకూర నంబర్ వన్ ప్లేస్ లో ఉంది. కాబట్టి తినే ముందు శుభ్రంగా కడుక్కోవడం మంచిది. గుడ్లు: కోడి గుడ్డుపై అతుక్కుపోయి కొన్ని క్రిములు ఉన్న కారణంగా వాటిని అలాగే తీసుకుంటే రోగాల బారిన పడే ఛాన్స్ ఉంటుంది. ఇవి కడుపులోకి చేసితే సాల్మొనెల్లా ఇన్ఫెక్షన్ కలించవచ్చు. పిల్లలు, వృద్ధులు, బలహీన రోగనిరోధక శక్తి కలిగిన వారు ముఖ్యంగా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అందుకే గుడ్లు కడిగిన తర్వాతే తినాలి. చికెన్: మాంసంలో క్యాంపిలోబాక్టర్ అనే బ్యాక్టీరియా కలిగి ఉంటుంది. ఏది జ్వరం, జీర్ణశయాంతర సమస్యలు కారణమవుతుంది. చికెన్ కిదిగినప్పటికీ ఈ బ్యాక్టీరియా ఇంకా మిగిలి ఉంటుంది. ఉందుకే పచ్చి చికెన్‌ను బాగా కడగాలి ఉపయోగించాలి. చికెన్‌ను కట్ చేసిన వెంటనే కట్టింగ్ బోర్డులు, కత్తులను శుభ్రంగా కడగాలి. ట్యూనా చేప: డీఫ్రాస్ట్ చేసిన చేపల స్టోర్ చేసినప్పడు జాగ్రత్త వహించకుంటే స్కాంబ్రోటాక్సిన్ అనే టాక్సిక్ ప్రొటీన్ ఏర్పడుతుంది. ఇది చర్మపై దద్దుర్లు, వాంతులు, పొత్తికడుపు నొప్పి, అతిసారం, అధిక హృదయ స్పందన రేటు, దృష్టిని కోల్పోయేలా చేసే ప్రమాదం ఉంది. చీజ్: చీజ్‌లో ఎటువంటి విషపూరిత రసాయనాలు లేనప్పటికీ దీన్ని తయారుచేసినప్పడు కల్తీ జరిగితే మాత్రం విషంగా మారుతుంది. దీని తయారీ సమయంలో జబ్బుపడిన జంతువులు దగ్గర లేకుండా చూసుకోవాలి. పాశ్చరైజ్డ్ పాలను ఉపయోగించడం వల్ల బ్రూసెల్లోసిస్, లిస్టెరియోసిస్ అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది.





# ఈ ఆహారాలతో ఆరోగ్యం భద్రం..


ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో తాగునీరు కలుషితం కావడం సర్వసాధారణం. ఈ కాలంలో పొరపాటున వ్యాధి సోకిన నీటిని తీసుకున్న మూత్రపిండాలు, కాలేయంపై ప్రభావం చూపుతుంది. వర్షాకాలంలో కామెర్లు వచ్చి అవకాశం అధికంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఏ బాక్టీరియా, వైరస్ త్వరగా ప్రభావితం కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వీటిని ఆరోగ్యంగా ఉంచాలంటే ఎలాంటి మందులు తీసుకోవలసిన పని లేదు మంచి ఆహారం తీసుకుంటే చాలు. కిడ్నీని ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవడం ఎంతో ముఖ్యం. భారతీయ వంటల్లో ఉపయోగించే కొన్ని ఆయుర్వేద మూలికలను ఉపయోగిస్తే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. వర్షాకాలంలో వీటిని క్రమం తప్పకుండా ఉపయోగిస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మూత్రపిండాల కోసం పసుపు: మీ రోజువారీ ఆహారంలో పసుపు పొడితో చేసిన చట్నీని తీసుకోండి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఎంజైమ్‌లు, కర్కుమిన్ అనే సమ్మేళనం కారణంగా శరీరంలో వాపు, నొప్పిని కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌లను నశింపజేస్తుంది. అయితే, ఎవరికైనా కామెర్లు వస్తే చికిత్స సమయంలో పసుపును తీసుకోవలసిన అవసరం లేదు. దీనికి వైద్యపరమైన కారణాలు కూడా ఉన్నాయి. కానీ ఆరోగ్యంగా ఉండాలంటే మాత్రం ప్రతిరోజూ ఆహారంలో పసుపును తీసుకోవాలి. ఇది కామెర్లు వచ్చే ప్రమాదం నుంచి కాపాడుతుంది. వర్షకాలంలో భోజనం తర్వాత, మంచినీటిలో పసుపు కలిపి తీసుకోండి. ఇలా రోజుకు ఒకసారి మాత్రమే చేయండి. అల్లం తీసుకోవడం వల్ల కిడ్నీ ఆరోగ్యంగా ఉంటుంది: కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచాలంటే అల్లం కచ్చితం తీసుకోవాల్సిన ఆహారం. బ్లాక్ టీలో కొద్దిగా అల్లం కలిపి రోజూ తాగవచ్చు. చట్నీ, పప్పు, కూరగాయలు మీరు చేసుకొనే ప్రతి ఆహారంలో అల్లం ఉపయోగించండి. దీనిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కిడ్నీ ఆరోగ్యంగా ఉండాలంటే వెల్లుల్లిని తినండి: వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం శరీరంలో మంట, నొప్పి, ఇన్ఫెక్షన్‌కు కారణమయ్యే సూక్ష్మ జీవులను నిరోధిస్తుంది. అందువల్ల పప్పు, కూరగాయలు, చట్నీలో వెల్లుల్లిని కచ్చితంగా ఉపయోగించండి. మీరు తెలియక వ్యాధి సోకిన ఆహారం లేదా నీరు తీసుకుంటే మీ శరీరం నుండి విషాన్ని ఫిల్టర్ చేయడంలో వెల్లుల్లి సహాయపడుతుంది.



## అతిగా వర్కౌట్ చేస్తున్నారా.?

శరీరం ఫిట్‌గా ఉండాలంటే వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. బిజీ లైఫ్‌లో మిమ్మల్ని మీరు ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, శరీరాన్ని చురుకుగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఆఫీసులో గంటల తరబడి డెస్క్ వర్క్ చేస్తాం. ఎక్కువ సేపు సీట్లో కూర్చుంటాం.. దాని వల్ల మన శరీరం ఫిట్ గా ఉండదు. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి, హెల్తీ డైట్‌తో పాటు రోజువారీ వర్కవుట్‌లు చేయడం అవసరం. అయితే అధిక వ్యాయామం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎక్కువసేపు వర్కవుట్ చేయడం వల్ల బీపీ ఎక్కువ కావడం తరచుగా కనిపిస్తుంది.శరీరం ఫిట్‌గా ఉండాలంటే వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. అయితే అధిక వ్యాయామం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎక్కువసేపు వర్కవుట్ చేయడం వల్ల బీపీ ఎక్కువ కావడం తరచుగా కనిపిస్తుంది. శరీరానికి వ్యాయామం అవసరం, కానీ అధిక వ్యాయామం కూడా మీ మరణానికి కారణం కావచ్చు. వారానికి 150 నిమిషాల వ్యాయామం లేదా ప్రతి వారం కేవలం 75 నిమిషాల వ్యాయామం చేస్తే మీ శరీరం ఖచ్చితంగా ఫిట్‌గా ఉంటుంది. శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పరిమిత సమయం వరకు వ్యాయామం చేస్తే సరిపోతుంది. మీరు కూడా జిమ్ చేస్తే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. తద్వారా వ్యాయామం మీ శరీరంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బలవంతంగా వ్యాయామం చేయవద్దు: చాలమంది కండరాలు లేదా అబ్స్ కోసం లేదా బరువు తగ్గడానికి ఎక్కువ సమయం వ్యాయామం చేస్తుంటారు. ఇలా చేస్తే కొవ్వు త్వరగా కరిగిపోతుందని భావిస్తున్నారు. వ్యాయామంతో శీఘ్ర ప్రయోజనాలను పొందడానికి గంటల తరబడి వర్కౌట్స్ చేయడం ప్రాణాంతకం. ఎక్కువ వ్యాయామం చేయడం వల్ల బీపీ అధికం కావడం, కండరాలు పట్టేయడం, ఎముకలు బలహీనపడడం వంటివి జరుగుతాయి. మీ వ్యాయామం ఉపయోగకరంగా ఉండాలంటే 30 నుంచి 45 నిమిషాల పాటు మితమైన వేగంతో వ్యాయామం చేయండి. ఎక్కువ వ్యాయామం చేయడం వల్ల అలసట: అతిగా వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని చురుకుదనం పోయి అలసట వస్తుంది. ఎక్కువ సేపు వర్కవుట్ చేస్తే శరీరంలో బలహీనత పెడుతుంది. తొందరపడి వ్యాయామం చేయకూడదని గుర్తుంచుకోండి. శరీరం ఫిట్‌గా ఉండాలంటే 40-45 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే సరిపోతుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

- **ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం**
- **ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్న ర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవ ర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.

విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

# పాకిస్థాన్‌లో రామాయణ ప్రదర్శన

- **కరాచీలో రామాయణాన్ని ప్రదర్శించిన స్థానిక నాటక బృందం**
- **నటులందరూ స్థానిక కళాకారులే**
- **విమర్శకుల నుంచి ప్రశంసలు**
- **నటనకు ప్రేక్షకుల నుంచి జేజేలు**



పాకిస్థానీ నాటక బృందం ఒకటి రామాయణ ఇతిహాసాన్ని నాటకంగా ప్రదర్శించి ప్రశంసలు అందుకుంటోంది. కరాచీకి చెందిన స్థానిక నాటక బృందం 'మౌజ్' సాంస్కృతిక సరిహద్దులను దాటి ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. రాముడు, సీత, రావణుడు వంటి కీలక పాత్రల చుట్టూ తిరిగే ఈ ఇతిహాస కథను సమకాలీన ప్రేక్షకులకు అనుగుణంగా, సంప్రదాయ సారాన్ని కాపాడుతూ ప్రదర్శిస్తోంది. ఇందులోని కళాకారులు కూడా పాకిస్థానీలే కావడం గమనార్హం. వారి నటనకు ప్రేక్షకుల నుంచి జేజేలు లభించాయి. కరాచీలోని ఆర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ పాకిస్థాన్‌లో ఈ నాటకాన్ని మొదటిసారి ప్రదర్శించారు. ఈ నాటక బృందం రామాయణం సారాంశాన్ని గౌరవిస్తూ, స్థానిక సాంస్కృతిక సందర్భాలకు అనుగుణంగా కొన్ని సవరణలు చేసింది. సంగీతం, దుస్తుల విషయంలో పాకిస్థానీ శైలిని అనుసరించింది. అయినప్పటికీ, రామాయణం మూల కథను, దాని నీతి సందేశాలను వక్రీకరించకుండా జాగ్రత్త వహించారు. నాటక దర్శకుడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ''రామాయణం ఒక సార్వత్రిక కథ, ఇది సరిహద్దులను దాటి అందరినీ ఆకర్షిస్తుంది. మేం ఈ కథను పాకిస్థానీ ప్రేక్షకులకు అందించడం ద్వారా, సాంస్కృతిక వారధిగా దీనిని ఉపయోగించాలని భావించాము'' అని తెలిపారు. ఈ నాటకాన్ని ఒక ప్రముఖ విమర్శకుడు ''ధైర్యమైన, సమతుల్యమైన ప్రయత్నం'' అని అభివర్ణించారు. మరొక విమర్శకుడు, నటనలోని భావోద్వేగ లోతు, దృశ్య సౌందర్యాన్ని కొనియాడారు. ముఖ్యంగా రావణుడి పాత్రధారిని మెచ్చుకున్నారు. పాకిస్థాన్‌లో రామాయణం వంటి హిందూ ఇతిహాసాన్ని ప్రదర్శించడంపై కొందరి నుంచి విమర్శలు కూడా వెల్లువెత్తాయి. ''మేము ఎవరినీ రెచ్చగొట్టాలని అనుకోలేదు. కథలు సరిహద్దులను దాటి మనుషులను ఒక్కటిగా చేస్తాయి'' అని నాటక నిర్మాతలలో ఒకరు అన్నారు. ఈ నాటకం విజయం తర్వాత, ఈ బృందం లాహోర్, ఇస్లామాబాద్‌లో కూడా ప్రదర్శనలు ఇవ్వాలని యోచిస్తోంది. అంతేకాదు, వారు ఈ నాటకాన్ని అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా దక్షిణాసియా, మధ్యప్రాచ్య ప్రాంతాల్లో ప్రదర్శించాలని భావిస్తున్నారు. దీని ద్వారా పాకిస్థాన్ కళాత్మక సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు.



# డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌లోకి శుభాన్షు శుక్లా టీమ్..

- **అంతరిక్ష కేంద్రం నుంచి తిరుగుప్రయాణం**

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ నుంచి తిరుగు ప్రయాణానికి శుభాన్షు శుక్లా బృందం సిద్ధమైంది. డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌కు ఆ వ్యోమగాములు చేరుకున్నారు. మరికొన్ని గంటల్లో ఐఎస్‌ఎస్‌ను ఆ స్పేస్‌క్రాఫ్ట్ వీడనున్నది. ఆ తర్వాత 23 గంటల్లోగా ఆ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ భూమి మీదకు రానున్నది. ఆక్సియం4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా తో పాటు మరో ముగ్గురు అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుక్లా రికార్డు క్రియేట్ చేశాడు. గతంలో 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. రిటర్న్ జర్నీలో భాగంగా కాలిఫోర్నియా తీరంలో డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ దిగనున్నది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం ఆ స్పేస్‌క్రాఫ్ట్ నేలపై వాలుతుంది. తిరుగు ప్రయాణం నేపథ్యంలో ఆదివారం అంతరిక్ష కేంద్రంలో ఫేర్‌వెల్ సెర్మనీ జరిపారు. శుభాన్షు శుక్లాతో పాటు కమాండర్ పెగ్గీ విట్సన్, మిషన్ స్పెలిస్ట్ స్లావోస్ ఉజన్‌స్కీ, తిబోర్ కాపు ఉన్నారు. ఫేర్‌వెల్ సందర్భంగా శుక్లా మాట్లాడుతూ.. త్వరలోనే భూమి మీద కలుసుకుందాం అని పేర్కొన్నాడు.

# ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు

- **పాఠశాలలకు మెయిల్ పంపిన దుండగులు**

దేశంలో బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు, ఎయిర్‌పోర్టులే టార్గెట్‌గా బెదిరింపులకు పాల్పడిన దుండగులు ఇప్పుడు స్కూళ్లను లక్ష్యంగా చేసుకున్నారు. దేశంలో ఉగ్రవాద సంస్థల స్లీపర్ సెల్స్ యాక్టివ్ అయ్యాయనే అనుమానాల నేపథ్యంలో పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని పలు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. ఢిల్లీలోని చాణక్య పురిలో గల నేవీ స్కూల్, ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు మెయిల్స్ వచ్చాయి. రెండు పాఠశాలలకు మెయిల్స్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు ఏ క్షణంలోనైనా పేల్చొచ్చని ఆ మెయిల్స్ సారాంశం. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో రంగంలోకి దిగారు. రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు ఢిల్లీ పోలీసులు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా అణువణువు తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు ప్రకటకించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని పోలీసులు కోరారు.







# పైలట్లకు హెచ్చరిక

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమానం కూలి అందులోని 241 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేసిన నిపుణుల కమిటీ.. ఇంధన స్విచ్ లు ఆఫ్ కావడం వల్లే విమానం కూలిపోయిందని తేల్చింది. తాజాగా ఈ నివేదిక బయటపెట్టడంతో మిగతా విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి. దీంతో బోయింగ్ విమానాల్లో ఇంధన సరఫరా స్విచ్‌లపై చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఎతిహాద్ ఎయిర్‌వేస్ తన పైలట్లకు అలర్ట్ నోటిఫికేషన్ జారీ చేసింది. బోయింగ్ 787 విమానాల్లోని ఇంధన స్విచ్ ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అదేసమయంలో తమ సంస్థకు చెందిన అన్ని విమానాల్లో ఇంధన స్విచ్ ల పనితీరును పరిశీలించేందుకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం.





# కన్నడ నటి సరోజాదేవి మృతికి ప్రధాని మోదీ సంతాపం

కర్ణాటక రాష్ట్రానికి చెందిన అలనాటి నటి సరోజాదేవి మృతికి ప్రధాని నరేంద్రమోదీ సంతాపం తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ప్రముఖ నటి బీ సరోజాదేవి మరణం బాధాకరమైన విషయమని, భారతీయ సినిమా రంగానికి, సంస్కృతికి ఆమె ఒక ఉన్నతమైన ప్రతీక అని ప్రధాని పేర్కొన్నారు. ఆమె తన అద్భుతమైన నటనా పటిమతో కొన్ని తరాల సినీ ప్రేక్షకులపై చెరిగిపోని ముద్ర వేశారని ప్రధాని మోదీ కొనియాడారు. అనేక భారతీయ భాషల్లో నటించిన ఆమె.. భారతీయ సినీ రంగానికి ఎనలేని సేవచేశారని కొనియాడారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఆమె ఉరిశిక్షను అడ్డుకోవడం కష్టమే..

- **సుప్రీంకోర్టుకు కేంద్రం ప్రభుత్వం వెల్లడి!**
- **హత్య కేసులో యెమెన్‌లో ఉరిశిక్ష విధించబడ్డ కేరళ నర్సు నిమిషా ప్రియ**
- **ఉరిశిక్షి తప్పించుకుంటుందా.. లేక యెమెన్ ప్రభుత్వ శిక్షకు బలవుతుందా..?**
- **ఆమె ఉరిశిక్షను అడ్డుకునే మార్గాలు చాలా తక్కువగా ఉన్నాయి : అటార్నీ జనరల్**
- **ప్రధాని మోదీకి కేరళ సీఎం లేఖ**



మరో 48 గంటల్లో ఉరిశిక్ష భారత ప్రభుత్వం, భారత అత్యున్నత న్యాయస్థానం, ఒక రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏమి చేయలేని పరిస్థితి. ఇన్ని వ్యవస్థలు ఒకరికి క్షమాభిక్ష పెట్టించలేకపోవడం ఎంటి అనుకుంటున్నారా..? హత్య కేసులో యెమెన్‌లో ఉరిశిక్ష విధించబడ్డ కేరళ నర్సు నిమిషా ప్రియ ఉరిశిక్షి తప్పించుకుంటుందా.. లేక యెమెన్ ప్రభుత్వ శిక్షకు బలవుతుందా మరి కొద్ది గంటల్లో తేలనుంది. ప్రియా కేసులో విదేశీ నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వం జోక్యం చేసుకునే సామర్థ్యం పరిమితమని, ప్రియా కేసు సంక్లిష్టమైన సమస్యగా ఉందని కేంద్రం కోర్టుకు తెలిపింది. ఆమె ఉరిశిక్షను అడ్డుకునే మార్గాలు చాలా తక్కువగా ఉన్నాయని అటార్నీ జనరల్ సుప్రీంకోర్టుకు తెలిపారు. యెమెన్‌లో ఏమి జరుగుతుందో మనం తెలుసుకోవడానికి మార్గం లేదనీ.. ఉదయం కూడా యెమెన్ ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ చర్చల్లో నిమిషా ప్రియను విడుదల చేసేందుకు యెమెన్ ప్రభుత్వం అంగీకరించలేదని స్పష్టం చేసింది. ప్రియాను కాపాడటానికి మిగిలి ఉన్న అవకాశం బ్లడ్ మనీ సెటిల్‌మెంట్ ద్వారానే జరుగుతుందని.. కానీ దానికి కూడా అక్కడి బాధిత కుటుంబం అంగీకరించడం లేదని ప్రియా తరపు న్యాయవాది సుభాష్ చంద్రాంకోర్టుకు తెలిపారు. నిమిషా ప్రియను కాపాడేందుకు యెమెన్ షరియా చట్టం ప్రకారం బాధితురాలి కుటుంబానికి నిమిషా కుటుంబం 8.6 కోట్లు (1 మిలియన్ డాలర్లు)బ్లడ్ మనీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా అక్కడివారి కుటుంబం దానికి ఒప్పుకోవట్లేదన్న విషయాన్ని కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ సందీప్ మెహతా స్పందిస్తూ యెమెన్‌లో ప్రియా ప్రాణాలు కోల్పోతే అది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రియా న్యాయవాది , అటర్నీ జనరల్ వాదనలు విన్న తర్వాత తదుపరి విచారణ జూలై 18కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ప్రియా కేసు పురోగతి గురించి జులై 18న తమకు తెలియజేయాలని కేంద్రం, ప్రియ తరపు న్యాయవాదికి సుప్రీంకోర్టు సూచించింది.

`ప్రధాని మోదీకి కేరళ సీఎం లేఖ

మరోవైపు యెమెన్‌లో జైలులో ఉన్న నిమిషా ప్రియను విడుదల చేయడానికి అత్యవసరంగా జోక్యం చేసుకోవాలని ప్రధాని మోదీని కోరారు కేరళ సీఎం. మార్చి 24, 2025న కేంద్ర విదేశాంగ మంత్రికి గతంలో రాసిన లేఖను జత చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. నిమిషా ప్రియ ప్రాణాలను కాపాడటానికి సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని ప్రధానిని పినరయి విజయన్ కోరారు.నిమిషా ప్రియా టోమీ థామస్ ఉరిశిక్షను జూలై 16, 2025న నిర్ణయించినట్లు మీడియా ద్వారా తెలిసిందనీ ఇది సానుభూతికి అర్హమైన కేసుగా పేర్కొన్నారు..నిమిషా ప్రియను నిర్దోషిగా విడుదల చేసి సురక్షితంగా తిరిగి రావడానికి కృషి చేస్తున్న వారందరికీ కేరళ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు పినరయి విజయన్..

# విజయ్ బేసిక్ పాలిటిక్స్ తెలుసుకోవాలి : డీఎంకే

తమిళనాడులో అజిత్‌కుమార్ అనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు పోలీస్ కస్టడీ లో మరణించిన ఘటన ఆ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. అధికార డీఎంకే బాధ్యతారహిత్యం వల్లే కస్టోడియల్ డెత్స్ జరుగుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటంతో ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. అజిత్ కుమార్ కస్టోడియల్ డెత్‌ను నిరసిస్తూ ఆదివారం టీవీకే పార్టీ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టింది. టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. టీవీకే శ్రేణులు భారీ సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా విజయ్ అధికార డీఎంకేపై విమర్శలు గుప్పించారు. అజిత్‌కుమార్ కుటుంబానికి ముఖ్యమంత్రి స్టాలిన్ సారీ చెప్పడంపై స్పందించారు. సారీ చెబితే సరిపోదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలని ప్రశ్నించారు. విజయ్ వ్యాఖ్యలపై సోమవారం డీఎంకే స్పందించింది. ఆ పార్టీ అధకార ప్రతినిధి టీకేఎస్ ఇలంగోవన్ మాట్లాడుతూ.. కస్టోడియల్ డెత్ కేసును సీబీఐకి అప్పగించామని చెప్పారు. నటుడు విజయ్ ముందుగా బేసిక్ రాజకీయాలు తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. కస్టోడియల్ డెత్‌లో పోలీసులు నిందితులుగా ఉన్నారని, ఐదుగురు పోలీసులు అరెస్టయ్యారని తెలిపారు. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయిస్తే పోలీసులు వాళ్ల కేసును వాళ్లే దర్యాప్తు చేసుకున్నారని విమర్శిస్తారని, సీబీఐకి అప్పగిస్తే సీబీఐ దర్యాప్తు ఎందుకు అంటారని విమర్శించారు. కాబట్టి ఆయన బేసిక్ పాలిటిక్స్ తెలుసుకోవాలని అన్నారు.





# లార్డ్స్ మైదానంలో ఉత్కంఠ..!

లార్డ్స్ మైదానంలో బ్యాటింగ్ అంత సులువు కాదని నాలుగో రోజూ నిరూపితమైంది. ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడిన మాదిరే.. టీమిండియా కూడా అదే బాటన నడుస్తోంది. లార్డ్స్ మైదానంలో ఉత్కంఠ పతాక స్థాయికి చేరింది. ఒక్కో బంతికి ఏం జరుగుతుందోనని ఊపిరి బిగపట్టి చూడాల్సిన పరిస్థితి.. భారత బౌలర్ల ప్రతాపానికి ఆతిథ్య ఇంగ్లండ్‌ను 200ల్లోపే కట్టడి చేశామనే ఆనందం క్రమేపీ ఆవిరవుతోంది. ఎందుకంటే.. ఛేదనలో గిల్ సేన కనీసం 60 పరుగులైనా చేయకముందే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇక చివరి రోజు సాధించాల్సిన 135 పరుగులే ఇప్పుడు కొండంత లక్ష్యంగా కనిపిస్తోంది. ఇక భారమంతా రాహుల్, పంత్‌లపైనే..

లార్డ్స్ మైదానంలో బ్యాటింగ్ అంత సులువు కాదని నాలుగో రోజూ నిరూపితమైంది. ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడిన మాదిరే.. టీమిండియా కూడా అదే బాటన నడుస్తోంది. పరుగులు సాధించడం కష్టంగా మారిన ఈ పిచ్‌పై భారత్ 193 పరుగుల ఛేదన కోసం రెండో ఇన్నింగ్స్ ఆరంభించింది. కానీ పేసర్ కార్స్ (2/11) ధాటికి ఆదివారం ఆట ముగిసే సమయానికి భారత్ 17.4 ఓవర్లలో 4 వికెట్లకు 58 పరుగులు చేసింది. రాహుల్ (33 బ్యాటింగ్) క్రీజులో ఉండగా.. జట్టు ఇంకా 135 పరుగులు వెనుకంజలో ఉంది. దీంతో చివరి రోజు పంత్, నితీశ్, జడేజాల ఆటపైనే విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. స్టోక్స్, ఆర్చర్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. అంతకుముందు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 192 పరుగులకు ఆలౌటైంది. రూట్ (40), స్టోక్స్ (33) రాణించారు. స్పిన్నర్ సుందర్‌కు నాలుగు.. బుమ్రా, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి.

పేసర్ల తడాఖా: 2 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్‌కు భారత పేసర్లు పరీక్ష పెట్టారు. పిచ్‌పై అనూహ్య బౌన్స్‌ను ఉపయోగించుకుంటూ కట్టడి చేశారు. దీంతో తొలి గంటలోనే జట్టు రెండు వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా నర్సరీ ఎండ్ నుంచి పేసర్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి డకెట్ (12), పోప్ (4)ల పనిబట్టా



డు. సెషన్ ఐదో ఓవర్‌లోనే తను డకెట్‌ను అవుట్ చేయగా.. కాసేపటికి పోప్‌ను ఎల్బీగా వెనక్కిపంపాడు. అంపైర్ నాటౌట్‌గా ప్రకటించినా.. సిరాజ్ ఒత్తిడి మేరకు గిల్ రివ్యూ కోరాడు. రీప్లే పరిశీలించిన థర్డ్ అంపైర్ అవుట్‌గా ప్రటించాడు. ఇక చక్కగా కుదురుకున్న ఓపెనర్ క్రాలే (22)ను నితీశ్ వెనక్కిపంపాడు. అయితే 50/3 స్కోరుతో కష్టాల్లో పడిన వేళ రూట్‌కు జత కలిసిన బ్రూక్ ఎదురుదాడికి దిగాడు. ఆకాశ్ ఓవర్‌లో తను 4,4,6తో 15 రన్స్ రాబట్టాడు. అయితే ఆకాశ్ ఫుల్ లెంగ్త్ డెలివరీని స్వీప్ షాట్ ఆడి బ్రూక్ బౌల్డయ్యాడు. ఆ తర్వాత మూడు ఓవర్లకే జట్టు 98/4 స్కోరుతో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

సుందర్ మ్యాజిక్: రెండో సెషన్‌లో రూట్‌స్టోక్స్ జోడీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసింది. పేసర్లు ఒత్తిడి పెంచినా వికెట్ తీయలేకపోయారు. దీంతో ఇద్దరూ క్రీజులో కుదురుకున్నారు. కెప్టెన్ గిల్ ఎట్టకేలకు 37వ ఓవర్ నుంచి స్పిన్నర్లను బరిలోకి దించాడు. సుందర్ పాత బంతితో మ్యాజిక్ చేస్తూ అత్యంత కీలకంగా మారిన ఈ జోడీకి బ్రేక్ వేశాడు. రూట్ స్వీప్ షాట్ ప్రయత్నంలో బౌల్డ్ కావడంతో ఐదో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యానికి చెక్ పడిరది. కాసేపటికే స్మిత్ (8)ను సైతం సుందర్ బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ ఈ సెషన్‌లో 77 పరుగులు చేయగలిగింది. ఇక ఆఖరి సెషన్‌లో ఇంగ్లండ్ ఒక్కసారిగా తడబడిరది. సుందర్ ఓవర్‌లో స్వీప్‌కు వెళ్లి స్టోక్స్ వెనుదిరిగాడు. ఇక బుమ్రా తన వరుస ఓవర్లలో కార్స్ (1), వోక్స్ (10)లను బౌల్డ్ చేయగా.. సుందర్ ఆఖరి వికెట్‌ను తీసి ప్రత్యర్థిని 200లోపే కట్టడి చేశాడు.

తడబాటుతో ఆరంభం: లక్ష్య ఛేదనలో భారత్ ఇన్నింగ్స్ సాఫీగా ఏమీ సాగలేదు. రెండో ఓవర్‌లోనే జైస్వాల్‌ను పేసర్ ఆర్చర్ డకౌట్ చేశాడు. ఈ దశలో రాహుల్‌కు జతగా కరుణ్ కాసేపు క్రీజులో నిలిచాడు. అటు రాహుల్ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోరు పెంచాడు. కానీ మరో ఎండ్‌లో వికెట్ల పతనం సాగింది. పేసర్ కార్స్ తన వరుస ఓవర్లలో కరుణ్, గిల్ (6) వికెట్లను తీసి భారత్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. ఇక సెషన్ ఆఖరి ఓవర్‌లో ఆకాశ్ (1)ను బౌల్డ్ చేసిన స్టోక్స్ గట్టి రఽలకే ఇచ్చాడు.

స్కోరుబోర్డుజి

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 387బీ

భారత్ తొలి ఇన్నింగ్స్: 387బీ

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలే (సి) జైస్వాల్ (బి) నితీశ్ 22బీ డకెట్ (సి) బుమ్రా (బి) సిరాజ్ 12బీ పోప్ (ఎల్బీ) సిరాజ్ 4బీ రూట్ (బి) సుందర్ 40బీ బ్రూక్ (బి) ఆకాశ్ 23బీ స్టోక్స్ (బి) సుందర్ 33బీ స్మిత్ (బి) సుందర్ 8బీ వోక్స్ (బి) బుమ్రా 10బీ కార్స్ (బి) బుమ్రా 1బీ ఆర్చర్ (నాటౌట్) 5బీ బషీర్ (బి) సుందర్ 2బీ ఎక్స్‌ట్రాలు: 32బీ మొత్తం: 62.1 ఓవర్లలో 192 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 122, 242, 350, 487, 5154, 6164, 7181, 8182, 9185, 10192బీ బౌలింగ్: బుమ్రా 163382బీ సిరాజ్ 132312బీ నితీశ్ 51201బీ ఆకాశ్ 82301బీ జడేజా 81200బీ సుందర్ 12.12224.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బి) స్మిత్ (బి) ఆర్చర్ 0బీ రాహుల్ (బ్యాటింగ్) 33బీ కరుణ్ (ఎల్బీ) కార్స్ 14బీ గిల్ (ఎల్బీ) కార్స్ 6బీ ఆకాశ్ (బి) స్టోక్స్ 1బీ ఎక్స్‌ట్రాలు: 4బీ మొత్తం: 17.4 ఓవర్లలో 58/4. వికెట్ల పతనం: 15, 241, 353, 458బీ బౌలింగ్: వోక్స్ 52110బీ ఆర్చర్ 40181బీ స్టోక్స్ 4.40151బీ కార్స్ 41112.



## ఫుల్ జోష్‌లో రిషబ్ పంత్..!

టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఓ క్రేజీ రికార్డ్ మీద కన్నేశాడు. లార్డ్స్ టెస్ట్‌లో దాన్ని అధిగమించాలని చూస్తున్నాడు. మరి.. ఆ రికార్డు ఏంటనేది ఇప్పుడు చూద్దాం. టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో అతడి బ్యాట్ ఓ రేంజ్‌లో గర్జిస్తోంది. వరుసగా సూపర్బ్ నాక్స్ ఆడుతున్నాడీ పించ్ హిట్టర్. తొలి రెండు టెస్టుల్లో అదరగొట్టిన పంత్.. ప్రతిష్టాత్మక లార్డ్స్ స్టేడియంలో జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ సమయంలో కీపింగ్ చేస్తూ గాయపడిన పంత్.. ఆ తర్వాత ఇంజ్యూరీని లెక్కచేయకుండా బ్యాటింగ్‌కు దిగాడు. టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు క్రీజులోకి వచ్చిన పంత్.. 112 బంతుల్లో 74 పరుగులు చేసి ఆదుకున్నాడు. కేఎల్ రాహుల్ (100)తో కలసి నాలుగో వికెట్‌కు 141 పరుగులు జోడిరచాడు. అలాంటోడు ఇప్పుడో అరుదైన రికార్డుపై కన్నేశాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..

చెరిపేయడం ఖాయం..: భారత వన్డే జట్టు సారథి రోహిత్ శర్మ రికార్డుకు ఎసరు పెట్టాడు రిషబ్ పంత్. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ హిస్టరీలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రోహిత్ టాప్‌లో ఉన్నాడు. 69 ఇన్నింగ్స్‌ల్లో 2716 పరుగులు చేశాడు హిట్‌మ్యాన్. అయితే పంత్ వల్ల ఇప్పుడీ రికార్డు ప్రమాదంలో పడిరది. డబ్ల్యూటీసీలో 65 ఇన్నింగ్స్‌లో కలిపి 2668 పరుగులు చేశాడు రిషబ్. రోహిత్ స్కోరుకు అతడు మరో 48 పరుగుల దూరంలో ఉన్నాడు. లార్డ్స్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో పంత్ ఎలాగూ బ్యాటింగ్‌కు దిగుతాడు. అతడు ఇప్పుడు ఉన్న ఫామ్‌కు సెకండ్ ఇన్నింగ్స్‌లో ఫిఫ్టీ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే రోహిత్ రికార్డును అతడు చెరిపేయడం కూడా పక్కా అనే చెప్పాలి. కాగా, గాయంతో బాధపడుతున్న పంత్ తర్వాతి మ్యాచులకు అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది క్లారిటీ లేదు. ఒకవేళ అతడు ఆడకపోతే మరో వికెట్ కీపర్ ధృవ్ జురెల్‌ను రీప్లేస్ చేసే చాన్సులు ఉన్నాయి. కేఎల్ రాహుల్ రూపంలో మరో కీపర్ కూడా టీమ్‌లో ఉన్నాడు.



## కశ్యప్‌తో వివాహ బంధానికి సైనా నెహ్వాల్ ఫుల్‌స్టాప్..

భారత స్టార్ షెట్లర్లు సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ జంట తమ వివాహ బంధానికి ముగింపు పలికారు. ఈ విషయాన్ని సైనా నెహ్వాల్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడిరచారు. ఏడేండ్ల వివాహ బంధానికి, 20 ఏండ్ల స్నేహానికి ముగింపు పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఎంతో ఆలోచించి, చర్చించిన తర్వాత తామిద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పరస్పర అవగాహనతో సహృద్భావ వాతావరణంలో విడాకులు తీసుకుంటున్నామని చెప్పారు. 'జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు మార్గాల్లోకి తీసుకెళ్తుంది. చాలా ఆలోచన, చర్చల తర్వాత కశ్యప్ పారుపల్లి, నేను విడిపోవాలని నిర్ణయించుకున్నాం. మేము మా శాంతి, ఎదుగుదల, స్వస్థతను ఎంచుకుంటున్నాం. కశ్యప్‌తో నాకు ఎన్నో తీపి గుర్తులు ఉన్నాయి. ఇకపై మిత్రులుగా ఉంటాం. మా నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తారని, ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం' అని ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. సైనా, కశ్యప్ జంట 2018లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరూ ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. అక్కడే వారి స్నేహం ప్రేమగా మారడంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సైనా రెండుసార్లు కామన్వెల్త్ చాంపియన్‌గా నిలిచారు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్నారు. 2015లో మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ 1 ర్యాంక్ సాధించారు. దీంతో ఆ ర్యాంక్ సాధించిన తొలి మహిళగా నిలిచారు. సైనా చివరిసారిగా జూన్ 2023లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. ఇక కశ్యప్ 2014లో కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధించారు. 2024లో రిటైర్‌మెంట్ ప్రకటించిన ఆయన.. కోచింగ్ ప్రారంభించారు.

## బీఎఫ్‌ఐ ఎన్నికలకు కమిటీ నియమించిన ఐవోఏ

3భారత బాక్సింగ్ సంఘం(బీఎఫ్‌ఐ)లో వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సందిగ్ధతకు తెరదించుతూ భారత ఒలింపిక్ సంఘం(ఐవోఏ) అధ్యక్షురాలు పీటీ ఉష..కమిటీని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని బీఎఫ్‌ఐ తాత్కాలిక ప్యానెల్ ఆదివారం ఒక ప్రకటనలో ధృవీకరించింది. ఆగస్టు31లోగా ఎన్నికలు పూర్తయ్యే అవకాశముందని తెలిపింది. ముగ్గురితో సభ్యులతో కూడిన ఐవోఏ కమిటీకి కోశాధికారి సహదేవ్ యాదవ్ అధ్యక్షతన వహించనుండగా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు భూపేందర్‌సింగ్ భాజ్వా, అడ్వకేట్‌ట పాయాల్ కాక్రా సభ్యులుగా ఉన్నారు. 'ప్రస్తుత బీఎఫ్‌ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ గడువు ఫిబ్రవరి 2వ తేదీతో ముగిసినా..అప్పటి నుంచి ఎన్నికల తేదీని ప్రకటించలేదు. ఐవోఏ నియమించిన కమిటీ దేశం లో బాక్సింగ్ కార్యకలాపాలు, నిర్వహణపై దృష్టి సారించనుంది. దీనికి తోడు ప్రపంచ బాక్సింగ్‌తో సం బంధాలతో తీసుకోవాల్సిన తప్పనిసరి చర్యలు, ఎన్నికలను సరైన పద్ధతిలో నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్‌ను ప్రకటించనుంది. దీనికి సంబంధించి వారం రోజుల్లో ఐవోఏకు నివేదిక సమర్పించాల్సి ఉంది' అని ఐవోఏ వర్గాలు తెలిపాయి.



## జ్యోతి యర్రాజీ సర్జరీ సక్సెస్



గాయంతో ఇబ్బంది పడుతున్న భారత స్టార్ అథ్లెట్ జ్యోతి యర్రాజీ మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుంది. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో 12.96 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం నెగ్గిన జ్యోతి... ప్రాక్టీస్ సందర్భంగా గాయపడింది. దీంతో పోటీలకు దూరమైన జ్యోతి... తాజాగా యాంటిరియర్ క్రూసియేట్ లిగమెంట్ (ఏసీఎల్)కు సర్జరీ చేయించుకున్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించింది. ప్రముఖ వైద్యుడు దిన్‌షా పర్దీవాలా పర్యవేక్షణలో జరిగిన శస్త్రచికిత్స విజయవంతమైందని తెలిపింది.

'గత కొన్ని వారాలు భారంగా గడిచాయి. గాయం కారణంగా అమితంగా ఇష్టపడే అథ్లెటిక్స్‌కు దూరంగా ఉండాల్సి రావడం తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. ఈ శుక్రవారం సర్జరీ విజయవంతంగా పూర్తైంది. కష్ట సమయంలో అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, కోచ్‌లు, భారత అథ్లెటిక్స్ సమాఖ్యకు ప్రత్యేక ధన్యవాదాలు. త్వరలోనే తిరిగి కోలుకుంటా. రెట్టించిన ఉత్సాహంతో ట్రాక్‌పై అడుగుపెట్టాలని భావిస్తున్నా' అని జ్యోతి పేర్కొంది.

## వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ విజేత సిన్నర్

**ఫైనల్లో అల్కరాజ్‌పై అద్భుత విజయం**
**తొలిసారి వింబుల్డన్ టైటిల్ కైవసం**

ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో కొత్త విజేత ఆవిర్భవించాడు. ఆదివారం హోరాహోరీగా సాగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో జానిక్ సిన్నర్ 46, 64, 64, 64తో కార్లోస్ అల్కరాజ్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. మూడు గంటల పాటు ఆసక్తికరంగా సాగిన పోరులో ప్రపంచ నంబర్‌వన్ సిన్నర్ విజయకేతనాన్ని ఎగురవేశాడు. అల్కరాజ్ హ్యాట్రిక్ టైటిల్ ఆశలకు చెక్‌పెడుతూ సిన్నర్ తొలిసారి వింబుల్డన్ ట్రోఫీని సగర్వంగా ఒడిసిపట్టుకున్నాడు. తద్వారా తన కెరీర్‌లో నాలుగో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.

నెల రోజుల క్రితం ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఎదురైన పరాభవానికి అల్కరాజ్‌పై సిన్నర్ దీటైన ప్రతీకారం తీర్చుకున్నాడు. అల్కరాజ్ చేతిలో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓటమికి వింబుల్డన్ ఫైనల్లో విజయంతో సమాధానమిచ్చాడు. ఆఖరి వరకు అభిమానులను అలరించిన ఫైనల్ పోరులో తొలి సెట్‌ను కోల్పోయిన సిన్నర్ అద్భుతంగా పుంజుకున్నాడు. అల్కరాజ్‌కు ఏమాత్రం అవకాశమివ్వకుండా పదునైన సర్వ్‌లకు తోడు బేస్‌లైన్ గేమ్‌తో కట్టిపడేశాడు. 46తో మొదటి సెట్ చేజార్చుకున్న ఈ ఇటలీ యువ సంచలనం రెండో సెట్ నుంచి చాంపియన్ ఆటతీరు కనబరిచాడు. ఆధిక్యాన్ని అంతకంతకు పెంచుకుంటూ వరుస గేమ్‌ల్లో స్పెయిన్ స్టార్ అల్కరాజ్‌ను నిలువరిస్తూ పాయింట్లు దక్కించుకున్నాడు. రెండో సెట్‌ను 64తో కైవసం చేసుకున్న సిన్నర్ మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. ఎక్కడా తడబాటుకు గురికాకుండా వరుసగా రెండు సెట్లను ఖాతాలో వేసుకుని వింబుల్డన్ విజేతగా నిలిచాడు. మ్యాచ్‌లో గణాంకాల విషయానికొస్తే సిన్నర్ 8 ఏస్‌లు సంధించగా, అల్కరాజ్ 15 ఏస్‌లు కొట్టాడు. అయితే అల్కరాజ్ 7 సార్లు అనవసర తప్పిదాలు చేస్తే సిన్నర్ రెండుసార్లకే పరిమితమయ్యాడు.



## టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అరుదైన రికార్డ్..!

**న్యూజిలాండ్ వెస్టిండీస్ రికార్డును బద్దలు కొట్టిన టీమిండియా!**

ప్రస్తుత ఇంగ్లాండ్ పర్యటనలో టీం ఇండియా విదేశీ గడ్డపై టెస్ట్ సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన జట్టుగా కొత్త రికార్డు సృష్టించింది. న్యూజిలాండ్, వెస్టిండీస్ జట్ల గత రికార్డులను అధిగమించి, 36 సిక్సర్ల తో భారత జట్టు కొత్త స్థానాన్ని సంపాదించుకుంది. ప్రస్తుతం లార్డ్స్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ టెస్ట్ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా రెండు బలమైన జట్ల రికార్డును బద్దలు కొట్టింది. మరి ఆ రికార్డ్ ఏంటో? దాని విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..! న్యూజిలాండ్,



వెస్టిండీస్ వంటి జట్ల పేరిట ఉన్న భారీ రికార్డును టీమిండియా బద్దలు కొట్టింది. విదేశీ గడ్డపై టెస్ట్ సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన జట్టుగా టీం ఇండియా నిలిచింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు భారత్ ఐదుసార్లు బ్యాటింగ్ చేసి మొత్తం 36 సిక్సర్లు కొట్టింది. గతంలో న్యూజిలాండ్, వెస్టిండీస్ జట్లు విదేశీ గడ్డపై టెస్ట్ సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును కలిగి ఉన్నాయి. 2014/15లో యుఎఇలో పాకిస్థాన్‌పై కివీస్ 32 సిక్సర్లు కొట్టింది. ఆ సమయంలో యుఎఇ పాకిస్తాన్‌కు సొంత మైదానం. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో న్యూజిలాండ్ 32 సిక్సర్లు కొట్టింది. దీనికి ముందు 1974/75లో వెస్టిండీస్ భారత పర్యటనలో 32 సిక్సర్లు కొట్టింది. ఇప్పుడు, ఇంగ్లాండ్‌తో ప్రస్తుత సిరీస్‌లో భారత్ 36 సిక్సర్లు కొట్టింది. గతంలో న్యూజిలాండ్, వెస్టిండీస్ జట్లు విదేశీ గడ్డపై టెస్ట్ సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును కలిగి ఉన్నాయి. 2014/15లో యుఎఇలో పాకిస్థాన్‌పై కివీస్ 32 సిక్సర్లు కొట్టింది. ఆ సమయంలో యుఎఇ పాకిస్తాన్‌కు సొంత మైదానం. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో న్యూజిలాండ్ 32 సిక్సర్లు కొట్టింది. దీనికి ముందు 1974/75లో వెస్టిండీస్ భారత పర్యటనలో 32 సిక్సర్లు కొట్టింది. ఇప్పుడు, ఇంగ్లాండ్‌తో ప్రస్తుత సిరీస్‌లో భారత్ 36 సిక్సర్లు కొట్టింది. లార్డ్స్ మ్యాచ్ విషయానికి వస్తే.. మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌట్ అయింది. అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ జో రూట్ జట్టు తరపున 104 పరుగులు సాధించగా, మిగిలిన ఆటగాళ్లు కూడా తమ పాత్రలను చక్కగా పోషించారు. భారత్ తరపున జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లు పడగొట్టాడు. ఇంతలో, భారత జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ కెఎల్ రాహుల్ జట్టు తరపున 100 పరుగులు చేయగా, రిషబ్ పంత్ 74 పరుగులు అందించాడు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# జూలై 20న భారీ ఎత్తున హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్..

దాదాపు మూడేళ్ల తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. చారిత్రాత్మక నేపథ్యంలో రూపొందిన 'హరి హర వీరమల్లు' జూలై 24న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నేపథ్యంలో, విడుదలకు నాలుగు రోజుల ముందు అంటే జూలై 20న భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తొలుత ఈ వేడుకను తిరుపతి లేదా విజయవాడలో నిర్వహించాలని యూనిట్ భావించినా, చివరికి విశాఖపట్నం సముద్రతీరాన్ని వేదికగా ఎంచుకున్నారు. అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యేలా అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌కు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని సమాచారం. రాజమౌళి అన్నగా గౌరవించే ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతాన్ని అందించడం, అలాగే పవన్ త్రివిక్రమ్ మధ్య ఉన్న సన్నిహిత సంబంధం, ఈ ఇద్దరినీ ఈ వేడుకకు ఆహ్వానించడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. నిర్మాత ఏ.ఎం. రత్నం వారిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్టు సమాచారం. ట్రైలర్ విడుదల అనంతరం సినిమా బిజినెస్‌కు విపరీతమైన క్రేజ్ ఏర్పడిరది. అన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కోసం ఫ్యాన్సీ ఆఫర్లు వస్తున్నట్లు టాక్.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లోనూ ఈ సినిమా విడుదలకానుంది. పవన్‌కు పాన్ఇండియా స్థాయిలో ఉన్న క్రేజ్ సినిమాకు హైప్‌ను మరింత పెంచుతోంది. దర్శకుడు జ్యోతి కృష్ణ రూపొందించిన ఈ చిత్రాన్ని ఏఎం రత్నం సమర్పణలో, దయాకర్ రావు 'మెగా సూర్య ప్రొడక్షన్స్' బ్యానర్‌పై నిర్మించారు. సినిమా సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూర్చారు. పవన్ కళ్యాణ్ వీరమల్లు పాత్రలో కనిపించనుండగా ఔరంగజేబుగా ప్రతినాయక పాత్రలో బాబీ డియోల్ కనిపించి సందడి చేయనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా కనిపించనుంది. అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నోరా ఫతేహి క ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్టు తెలుస్తుంది. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో సక్సెస్ అయిన తర్వాత విడుదలవుతున్న తొలి సినిమా హరిహర వీరమల్లు కావడంతో ఈ మూవీపై అందరిలో ఆసక్తి నెలకొంది.

# డీఎంకే సర్కారుపై నటుడు విజయ్ ఫైర్

తమిళనాడు రాష్ట్రంలో అజిత్ కుమార్ అనే సెక్యూరిటీ గార్డు కస్టోడియల్ డెత్ సంచలనం రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ ఆదివారం చెన్నైలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో 'తమిళగ వెట్రి కళగం' పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రం నుంచి తమకు కావాల్సింది సారీ కాదని, న్యాయమని అన్నారు. నిరసన కార్యక్రమంలో నటుడు విజయ్ నల్ల చొక్కా ధరించారు. చేతిలో 'సారీ కాదు, మాకు న్యాయం కావాలి' అని రాసిపెట్టి ఉన్న ప్లకార్డును పట్టుకున్నారు. అనంతరం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీవీకే శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి ఎక్కువగా సారీ అనే సమాధానమే వినిపిస్తోందని విమర్శించారు. అన్నా యునివర్సిటీ కేసు నుంచి అజిత్ కుమార్ కేసు వరకు డీఎంకే పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలని ప్రశ్నించారు. కోర్టులే జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయని, అలాంటప్పుడు ప్రభుత్వంతో పనేముంది, ముఖ్యమంత్రితో అవసరం ఏముందని విజయ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతుడు అజిత్ కుమార్ పేద కుటుంబం నుంచి వచ్చిన యువకుడని, ఈ ఘటన అనంతరం సీఎం సారీ చెప్పారని అన్నారు. డీఎంకే పాలనలో ఇప్పటివరకు 24 మంది కస్టడీలో మరణించారని, వారందరికీ కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అజిత్ కుమార్ కుటుంబానికి ఇచ్చినట్లే ఆ బాధిత కుటుంబాలకు కూడా పరిహారం ఇవ్వాలన్నారు. కాగా శివగంగై జిల్లా తిరుప్పువనం సమీపంలోని మడపురంలో భద్రకాళియమ్మన్ ఆలయానికి ఇటీవల వచ్చిన ఇద్దరు మహిళా భక్తుల నగలు పోయాయి. ఈ కేసులో ఆలయ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న అజిత్‌కుమార్‌తో సహా పలువురిని పోలీసులు విచారించారు. ఈ క్రమంలో అజిత్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది. దాంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ విచారిస్తోంది. అజిత్ ఒంటిపై 44 గాయాలున్నట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. పోలీస్ కస్టడీలో అతడు తీవ్రమైన హింసకు గురైనట్లు వైద్యులు తెలిపారు. గుండె, కాలేయం లాంటి అంతర్గత భాగాల్లో తీవ్ర రక్తస్రావం అయినట్లు వెల్లడిరచారు.






# సోషల్ మీడియాలో రచ్చ లేవుతున్న బ్యూటీ..

సినిమా ఇండస్ట్రీలో హిట్స్, ఫ్లాప్స్ అనేవి చాలా కామన్. హీరోలు, హీరోయిన్స్ చాలా మంది హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. కొంతమంది మాత్రం ఫ్లాప్స్ వస్తే కనిపించకుండా పోతారు. ముఖ్యంగా హీరోయిన్స్.. సినిమాలు ఫ్లాప్ అయితే చాలు ఐరెన్ లెగ్ అని ట్యాగ్ వేసేస్తారు. సినిమా అవకాశాలు కూడా తగ్గిపోతాయి.. క్రమంగా ఇండస్ట్రీలో కనిపించకుండాపోతారు.. కానీ ఈ హీరోయిన్ రూటే సపరేట్.. 20ఏళ్లుగా ఒక్క హిట్ అందుకోలేకపోయింది.. ఇరవై ఏళ్లకు పైగా సినీ ఇండస్ట్రీలో ఉంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఇరవై ఏళ్లుగా హిట్స్ మాత్రం అందుకోలేకపోయింది. కానీ ఆమె క్రేజ్ మాత్రం ఎక్కడ తగ్గలేదు. అందంలో అప్సరస.. గ్లామర్ డోస్ కూడా ఎక్కువే.. కానీ అదృష్టం మాత్రం దక్కలేదు ఈ చిన్నదానికి.. ఇంతకూ ఆమె ఎవరంటే.. బాలీవుడ్ ముద్దుగుమ్మ చిత్రాంగదా సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిత్రాంగదా రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జన్మించి, అక్కడే పెరిగింది. బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యింది. 2005లో హజారోన్ ఖ్వైషేన్ ఐసీ అనే క్రైమ్ డ్రామాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ నుంచి హీరోయిన్ గా మారింది ఈ చిన్నది. హీరోయిన్ గానే కాదు నిర్మాతగానూ చేసింది. 2018లో సూర్మా అనే స్పోర్ట్స్ డ్రామాకు నిర్మాతగా వ్యవహరించింది. ఇటీవలే హౌస్‌ఫుల్ 5 సినిమాలోనూ కనిపించింది ఈ ముద్దుగుమ్మ. సినీ కెరీర్ లో చిత్రాంగదా సింగ్ తొమ్మిదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. ఆ సమయంలో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ మిస్ చేసుకుంది. అలాగే ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. కెరీర్ లో నేను ఎన్నో తప్పులు చేశాను. నేను ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకున్నా.. గ్యాంగ్‌స్టర్ సినిమా నేను రిజెక్ట్ చేశా.. అంతే కాదు తను వెడ్స్ మను సినిమాను కూడా నేను మిస్ చేసుకున్నా.. మంగల్ పాండే'లో అమీషా పటేల్ చేసిన పాత్రను కూడా నేను రిజెక్ట్ చేశా.. అని తెలిపింది. సినిమాలు నిరాశపరిచినప్పటికీ ఆమె నటనకు ఎప్పుడూ మంచి మార్కులే పడ్డాయి. కానీ కమర్షియల్‌గా పెద్ద హిట్స్ లేకపోవడం ఆమె కెరీర్‌కు మైనస్‌గా మారింది. ఇప్పటికి కూడా ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో అవకాశాలు అందుకుంటుంది.

# తరుణ్ భాస్కర్ అసహనం

హాలీవుడ్ నుంచి వచ్చిన సూపర్‌మ్యాన్ సినిమాలోని పలు సన్నివేశాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కత్తిరించడంపై టాలీవుడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. హాలీవుడ్ నుంచి వచ్చిన సూపర్‌మ్యాన్ సినిమాలోని పలు సన్నివేశాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కత్తిరించడంపై పలువురు సినీ ప్రముఖులు తప్పుబడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఉన్న ముఖ్యమైన 33 సెకండ్ల ముద్దు సన్నివేశాన్ని ఇండియన్ వెర్షన్‌లో కట్ చేయించింది సెన్సార్ బోర్డు. దీంతో ఈ విషయంపై బాలీవుడ్ నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తం చేసింది. సూపర్‌మ్యాన్ సినిమాలో ముద్దు సన్నివేశం తొలగించారని తెలిసింది. ఏం దిక్కుమాలిన చర్య ఇది. మనల్ని థియేటర్‌కి రమ్మన్ని పైరసీని ఎంకరేజ్ చేయవద్దని సెన్సార్ వాళ్లు కోరతారు. కానీ వాళ్లేమే ఇలాంటి పనులు చేస్తున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. థియేటర్‌కు వెళ్ళే అనుభవాన్ని ఎందుకు ఇంత దారుణంగా మారుస్తారు? మేము ఏం చూడాలనుకుంటున్నామో మమ్మల్ని నిర్ణయించుకోనివ్వండి. మా సమయంతో, మా డబ్బుతో ఏం చేయాలో మమ్మల్ని డిసైడ్ అవుతాము అంటూ శ్రేయా రాసుకొచ్చింది. అయితే ఈ విషయంపై తాజాగా తన వంతు గొంతు కలిపాడు టాలీవుడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్. సెన్సార్ తీసుకున్న ఈ నిర్ణయంపై తరుణ్ స్పందిస్తూ.. ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో, 'విలువలు' నేర్పించాలనే పేరుతో సినిమాలను సెన్సార్ చేయడం కాలం చెల్లిన పద్ధతిగా, హాస్యాస్పదంగా అనిపిస్తుంది. ఇది కళను నియంత్రించడానికి, నైతిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి చేసే ఒక తప్పుడు ప్రయత్నం. సమాజానికి కథల నుంచి రక్షణ కావాలన్నట్లుగా ఉంది. ఇది సంస్కృతిని కాపాడడం కాదు. వ్యక్తిగత అహంభావాలను పెంచి పోషించడమే. ఇది నిజంగా బాధాకరం అంటూ తరుణ్ రాసుకోచ్చాడు.





# బిగ్ బాస్ హౌస్‌లోకి ఫోక్ సింగర్..!

బిగ్ బాస్ సీజన్ 9 కు రంగం సిద్ధం అయ్యింది. ఈ రియాలిటీ గేమ్ షో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఎన్నో భాషల్లో అలరిస్తున్న బిగ్ బాస్ గేమ్ షో.. ఇప్పుడు తెలుగులోనూ అలరిస్తుంది.. ఇప్పటికే ఈ రియాల్టీ గేమ్ షో తెలుగులో 8 సీజన్స్ ను పూర్తి చేసుకుంది. ఇక ఇప్పుడు సీజన్ 9కు రంగం సిద్ధం అయ్యింది. త్వరలోనే బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభంకానుంది. దాదాపు 100రోజుల పాటు జరిగే ఈ గేమ్ షో కోసం సామాన్యుల నుంచి సెలబ్రెటీలు, సోషల్ మీడియాలో క్రేజ్ తెచ్చుకున్న వారు బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెడుతుంటారు. ఇప్పటికే చాలా మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఇక ఇప్పుడు త్వరలో ప్రారంభం కాబోతున్న బిగ్ బాస్ హౌస్ లోకి ఓ ట్రెండిరగ్ సింగర్ ఎంట్రీ ఇస్తుందని సోషల్ మీడియా కోడై కూస్తుంది. రీసెంట్ డేస్ లో ఫోక్ సాంగ్స్ కు విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంటున్నాయి. భాషతో సంబంధంలేకుండా పాన్ ఇండియా రేంజ్ పాపులర్ అవుతున్నాయి మన ఫోక్ సాంగ్స్.. ఇప్పటికే యూట్యూబ్ లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ సొంతం చేసుకుంటున్నాయి జానపదగీతాలు.. సోషల్ మీడియాలో దుమ్మురేపిన సాంగ్స్ లో తిన్నా తీరం పడుతలే.. కూసున్నా తీరం పడుతలే.., ఆనాడేమన్నంటినా తిరుపతి.. నిన్ను ఈనాడేమన్నంటినా తిరుపతి సాంగ్స్ ఎంత పాపులర్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సాంగ్స్ తో మంది క్రేజ్ తెచ్చుకుంది ఈ స్టార్ సింగర్ ఆమె ఎవరో కాదు.. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం గన్నోర గ్రామానికి చెందిన లక్ష్మి. ఈ జానపద సింగర్ చిన్నతనం నుంచి పాటలు పాడుతుంది. ఫోక్ సాంగ్స్ తో పాపులరైన లక్ష్మికి సినిమాల్లో పాడే అవకాశం వచ్చింది. ఏకంగా పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప 2లో పీలింగ్స్ అనే సాంగ్ పాడే అవకాశం అందుకుంది. ఈ సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పుష్ప 2 సినిమా కంటే ముందు బ్యాచ్ సినిమాలో ఓ సాంగ్, అలాగే దసర సినిమాలో ధూమ్ ధామ్ దోస్తాన్ సాంగ్ పాడిరది లక్ష్మి. అయితే లక్ష్మి బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్తుందని ఇటీవల వార్తలు వచ్చాయి. దీని పై లక్ష్మి స్పందిస్తూ.. బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లాలన్న ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు. నా భర్త, ఏడాదిన్నర పిల్లాడే నా ప్రపంచం.. వాళ్ళను విడిచి నేను ఎక్కడికీ వెళ్ళను. దుబాయ్, మస్కట్ వంటి దేశాల్లో ప్రోగ్రామ్స్ కు వెళ్లలేక పోయాను.. బిగ్ బాస్ నేను చూస్తూ ఉంటాను.. అవకాశం వస్తే వెళ్ళడానికి ప్రయత్నిస్తా అని లక్ష్మి చెప్పుకొచ్చింది. మరి ఈ సింగర్ బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెడుతుందేమో చూడాలి.



# ఒకప్పుడు టీవీ యాంకర్... ఆ తర్వాత హీరోయిన్ గా సక్సెస్..!

ఈ హీరోయిన్ ఒకప్పుడు టీవీ యాంకర్ గా కెరీర్ ప్రారంభించింది. మోడలింగ్ లోనూ సత్తా చాటింది. ఆ తర్వాత హీరోయిన్ గానూ సక్సెస్ అయ్యింది. ప్రస్తుతం మన దేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటోన్న హీరోయిన్లలో ఈ అందాల తార కూడా ఒకరు. కేరళలోని ఒక మారుమూల గ్రామంలో పుట్టింది. నటనపై ఉన్న ఆసక్తి తో అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొని హీరోయిన్‌గా సక్సెస్ అయ్యింది. దక్షిణాదిలోనే టాప్ హీరోయిన్ అవుతుందని బహుశా ఆమె కూడా ఊహించి ఉండకపోవచ్చు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోతోంది. గతంలో తన రెమ్యునరేషన్ కారణంగా పలు సార్లు వార్తల్లో నిలిచిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు మరోసారి అదే విషయంతో హాట్ టాపిక్ గా మారింది. స్టార్ హీరోలతో సినిమాలు చేస్తోన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ఒక్కో సినిమాకు రూ. 10 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల ఒక 50 సెకెన్ల ప్రకటనలో నటించిడానికి ఆమె రూ. 5 కోట్లు పారితోషికం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ఒక వార్త బాగా వైరల్ అవుతోంది. అంటే సెకనుకు అక్షరాలా రూ. 10 లక్షలు అన్నమాట. ఇలా రికార్డు రెమ్యునరేషన్ తో వార్తల్లో నిలిచిన ఆ హీరోయిన్ మరెవరో కాదు లేడీ సూపర్ స్టార్ నయన తార. ప్రస్తుతం సినిమాల్లో బిజీగా ఉంటోన్న నయన తార అరుదుగా మాత్రమే ప్రకటనల్లో నటిస్తోంది. అయితే ఇటీవల, 50 సెకన్ల టాటా స్కై ప్రకటనలో నటించడానికి ఆమె రూ. 5 కోట్లు పారితోషికం తీసుకున్నట్లు నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ యాడ్ షూట్ రెండు రోజుల పాటు జరిగిందని సమాచారం. ప్రస్తుతమున్న స్టార్ హీరోలు కూడా ఒక్క యాడ్‌కు ఇంత రెమ్యునరేషన్ తీసుకోరు. కానీ నయనతార మాత్రం తన రికార్డు రెమ్యునరేషన్ తో మరోసారి హాట్ టాపిక్ గా మారింది. నయన తార ప్రస్తుతం మెగా స్టార్ చిరంజీవితో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా భాగం పూర్తయ్యింది. దీంతో పాటు పలు క్రేజీ ప్రాజెక్టులు కూడా ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్నాయి.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in